



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 280 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 16 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 280 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 16 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై
# జీఎస్టీ తగ్గించండి
## పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు

- కేంద్రమంత్రి పియూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ...
- సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ
- అమరావతిలో సమావేశం
- హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి
- పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక
- ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు.

వివరాలు 2లో..

జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..
## రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

- ‘తల్లికి వందనం’ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- తల్లుల ఆనందం చూసి జగన్‌కు కడుపుమంట పెరిగిందంటూ ఎద్దేవా
- జగన్ తన పత్రికలో ఫేక్ ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కొందరు లబ్ధిదారులకు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే నిధుల విడుదలని స్పష్టం
- దొంగ లెక్కలు, అవినీతి జగన్ బ్రాండ్ అని, తమది కాదని విమర్శ
- జగన్‌కు రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తానంటూ లోకేశ్ వ్యంగ్యం



‘తల్లికి వందనం’ పథకం అద్భుత విజయం సాధించిందని, ఇది చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి కడుపుమంట మూడు రెట్లు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అందుకే, ఈ పథకం అమలు తీరుపై జగన్ రెడ్డి తన పత్రిక ద్వారా మరోసారి అసత్య ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. “తల్లికి వందనం సూపర్ సక్సెస్! తల్లుల కళ్లలో ఆనందం చూసి జగన్ రెడ్డి గారి కడుపు మంట మూడింతలు పెరిగింది. మరోసారి తన

వివరాలు 2లో..

దాడులు చేస్తే..అమెరికా
## ఫోర్స్ మొత్తం మీపై అటాక్ చేస్తాయి
ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



ఇజ్రాయెల్ లోని అమెరికా సైనిక స్థావాలపై జరిగితే తీవ్ర పరిణామాలుంటాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో ట్రంప్ హెచ్చరికలు చేశారు. తమపై దాడికి అమెరికా బలగాలు సాయం చేస్తున్నాయని ఇరాన్ ఆరోపిస్తున్న క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## దేశంలో నెంబర్ వన్ సీఎం అంటే చంద్రబాబే



- సీఎం చంద్రబాబుపై సినీ నటుడు సుమన్ ప్రశంసలు
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వమే కీలకం అని వెల్లడి
- ఆయన అనుభవం, దార్శనికత రాష్ట్రానికి ఎంతో మేలు అని ఉద్ఘాటన

“చంద్రబాబు ఒక విజనరీ. ఎలాంటి సంక్షోభం వచ్చినా పరిష్కరించగలిగిన సమర్థుడు చంద్రబాబు. దేశంలోనే నెంబర్ వన్ సీఎం ఎవరంటే చంద్రబాబే. దెబ్బతిన్న రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం... అందుకు ప్రజలు కూడా సహకరించాలి. ఆయనకు కొంత సమయం ఇవ్వాలి. ఏది ముందు చెయ్యాలి, ఏది తర్వాత చెయ్యాలి అనే ప్రాధాన్యతలు ఉంటాయి... మనకు కావాల్సింది ఇప్పుడే జరగాలి అంటే కుదరదు...

వివరాలు 2లో..

## ఇరాన్ అంతు చూసేదాకా కుమారుడి పెళ్లి వాయిదా...
ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నిర్ణయం

- మరికొన్నిరోజుల్లో అమీత్ యార్డేనీతో నెతన్యాహు కుమారుడు అవ్‌నర్ వివాహం
- ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం
- కుమారుడి వివాహం వాయిదా వేసుకున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



వివరాలు 2లో..

## మాజీ సీఎం విజయ్ రూపానీ
# మృతదేహం గుర్తింపు

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి
- మూడు రోజుల తర్వాత డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహం గుర్తింపు
- రూపానీ కుటుంబ సభ్యుల డీఎన్‌ఏతో సరిపోలిన నమూనాలు
- మొత్తం 32 మంది మృతుల డీఎన్ఏ నమూనాలు సరిపోలినట్లు వెల్లడి
- తీవ్రంగా కాలిపోవడంతో మృతదేహాల గుర్తింపులో జాప్యం

వివరాలు 2లో..



గోదావరి నదిలో మునిగి
## నలుగురు మృతి.. బాసరలో విషాదం

- హైదరాబాద్ నుంచి బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన కుటుంబం
- నదిలో స్నానానికి దిగి ఐదుగురు గల్లంతు
- నలుగురి మృతదేహాలు వెలికి తీత.. మరొకరి కోసం గాలింపు



బాసర సరస్వతీ మాత దర్శనానికి వెళ్లిన భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో మునిగిపోయారు. స్నానం కోసం నదిలో దిగిన ఐదుగురు గల్లంతయ్యారు. నలుగురి మృతదేహాలను వెలికి తీసిన సహాయక సిబ్బంది.. మరొకరి కోసం నదిలో గాలిస్తున్నారు.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ విసుర్లు

- ఆయన చైనా, పాక్ లనే నమ్ముతారంటూ ఎద్దేవా
- దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటమే రాహుల్ పని అంటూ ధ్వజం
- కుంభమేళా మృతుల లెక్కలపై రగడ
- యూపీ ప్రభుత్వం వాస్తవాలు దాచిపెట్టిందని రాహుల్ విమర్శ

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో మరణాల సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందంటూ రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై గిరిరాజ్ సింగ్ మండిపడ్డారు. భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా రాహుల్ గాంధీ పదేపదే విదేశీ వార్తా సంస్థల నివేదికలపై ఆధారపడుతున్నారని ఆయన ఆరోపించారు.“రాహుల్ గాంధీ చైనా, పాకిస్థాన్ రాయబార కార్యాలయాలను, బీబీసీ నివేదికలను నమ్ముతారు

వివరాలు 2లో..



## రండి... మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి

- ఈ నెల 21న విశాఖలో ‘యోగాంధ్ర’ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రజలకు ఆహ్వానం
- యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపు
- కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు సన్నాహాలు



విశాఖలో ఈ నెల 21న ‘యోగాంధ్ర’ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో 5 లక్షల మందితో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో, యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు సోషల్ మీడియాలో స్పందించారు. “ప్రపంచానికి భారత దేశం ప్రసాదించిన దివ్య వరం%ొ% యోగ. ఆరోగ్యాన్నే కాకుండా ఆయుష్షను పెంచే యోగ

వివరాలు 2లో..

# అవార్డుల వేడుకలు మిస్ అవ్వొద్దు



## చిత్ర పరిశ్రమకు దిల్‌రాజు సూచన

హైదరాబాద్: ప్రభుత్వాలు నిర్వహించే సినిమా వేడుకకు తప్పనిసరిగా హాజరుకావాలని చిత్ర పరిశ్రమకు ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు సూచించారు. ‘తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్’ ప్రదానోత్సవం శనివారం జరిగిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు దిల్ రాజు తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించారు.“తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక నిన్న గ్రాండ్‌గా జరిగింది. ఆ విషయంలో ఆనందంగా ఉంది. దాని కోసం ఆరు నెలలుగా వర్క్ చేశాం. ఈ పురస్కారాలకు సంబంధించి కొన్ని నియమ, నిబంధనలు ఉన్నాయి. ముందుగా 2024 చిత్రాలకే అవార్డులు ఇవ్వాలన్నది ప్లాన్. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాది నుంచీ ఇస్తే బాగుంటుందని పలువురు సూచించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### రోజా "షో" కు పేకప్ చెప్పేయలనుకుంటున్నారా?

# కేసు రెడీ అవుతుందా?

మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు.

**చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని...**

దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు. రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

**మంత్రిగా ఉన్న సమయంలో...**

ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతుల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు

**కొత్త ప్రభుత్వం రాగానే...**

కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

- మొదటి పేజి తరువాయి

పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు.

ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఇరాన్ అంతు చూసేదాకా కుమారుడి పెళ్లి వాయిదా...

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన ప్రస్తుత పరిస్థితుల్లో, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తన కుమారుడి వివాహ వేడుకను వాయిదా వేసుకున్నారు. ఇజ్రాయెల్ సైనిక దళాలు (ఐడీఎఫ్) గాజాపై దాడులు కొనసాగిస్తుండటం, అదే సమయంలో ఇరాన్‌తో ప్రత్యక్ష ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

నెతన్యాహు కుమారుడు అవ్‌నర్ నెతన్యాహు, అమీత్ యార్డేనీల వివాహం మరికొన్ని రోజుల్లో జరగాల్సి ఉంది. ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు నెతన్యాహు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే, ఇటీవల ఇరాన్‌లోని కొన్ని సైనిక స్థావరాలు, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఐడీఎఫ్ దాడులు నిర్వహించింది. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులకు దిగింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ప్రధాని నెతన్యాహు తన కుమారుడి పెళ్లిని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నారు. మరోవైపు, గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు కుమారుడి వివాహ విషయం చర్చనీయాంశంగా మారింది. గాజాలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతుంటే, ప్రధాని ఇంట్లో వివాహ వేడుకలు నిర్వహించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ విమర్శలు కూడా పెళ్లి వాయిదా నిర్ణయానికి ఒక కారణంగా ఉండవచ్చని కొన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య దాడులు, ప్రతిదాడులతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఇరాన్‌లోని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయం, ఎస్‌పీఎన్‌డీ అణు ప్రాజెక్టు ప్రధాన కార్యాలయంపై

దాడులు చేసినట్లు ఐడీఎఫ్ తమ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. ఈ దాడుల సమయంలో ఇజ్రాయెల్‌లోని అనేక నగరాల్లో సైరన్లు మోగడంతో లక్షలాది మంది ప్రజలు భయంతో షెల్టర్లలో తలదాచుకున్నారని కూడా తెలిపింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై తాము ఒక అత్యాధునిక క్షిపణిని ప్రయోగించామని ఇరాన్ తాజాగా ప్రకటించడం గమనార్హం. పశ్చిమాసియాలో నెలకొన్న ఈ యుద్ధ వాతావరణం ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

### జగన్ గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది..

# రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను

- మొదటి పేజి తరువాయి

విష పత్రికలో ఫేక్ ప్రచారానికి తెరలేపారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం... చెయ్యనివ్వం. జగన్ రెడ్డి గారూ కడుపు మంటగా ఉన్నట్టుంది... రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను వాడండి... కాస్త తగ్గుద్ది" అంటూ ఎద్దేవా చేశారు.

# రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి గిరిరాజ్ విసుర్లు

- మొదటి పేజి తరువాయి

కానీ, సొంత దేశాన్ని నమ్మరు. ఇదే రాహుల్ గాంధీ విశ్వసనీయతకు నిదర్శనం" అంటూ గిరిరాజ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్టుకు ఆయన ఈ విధంగా స్పందించారు. "ఆపరేషన్ సిందూర్ అయినా, ఏదైనా బీబీసీ కథనం అయినా, ఆయన ఎప్పుడూ భారతదేశానికి వ్యతిరేకంగానే మాట్లాడతారు. దేశానికి వ్యతిరేకంగానే మాట్లాడాలని ఆయన శపథం చేసినట్లుంది" అని గిరిరాజ్ సింగ్ అన్నారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో మరణించిన వారి వాస్తవ సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాచిపెట్టిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తూ బీబీసీ నివేదికను ఉటంకించారు. "కుంభమేళా తొక్కిసలాటలో మరణాల సంఖ్యను దాచిపెట్టినట్లు బీబీసీ నివేదిక వెల్లడించింది. కొవిడ్ సమయంలో లాగే, పేదల మృతదేహాలను గణాంకాల నుంచి తొలగించారు. ప్రతి పెద్ద రైలు ప్రమాదం తర్వాత నిజాన్ని తొక్కిపెట్టినట్లే ఇప్పుడూ జరుగుతోంది" అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఇదే బీజేపీ నమూనా %-% పేదలను లెక్కించకపోతే, జవాబుదారీతనం కూడా ఉండదు!" అని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. సున్నితమైన విషయాలను రాజకీయం చేస్తున్నారని, దేశీయ సంస్థల కంటే విదేశీ మీడియాను నమ్ముతున్నారని పలువురు నేతలు ఆరోపించారు. ఇదిలా ఉండగా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా రాహుల్ గాంధీ ఆరోపణలను సమర్థించారు. అదే బీబీసీ నివేదికను ప్రస్తావిస్తూ, తొక్కిసలాటలో మరణించిన వారి వాస్తవ సంఖ్యను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దాచిపెట్టిందని ఆయన ఆరోపించారు. గణాంకాలను తారుమారు చేసేవారిని ప్రజలు నమ్మరని, ఎవరినీ పేరు పెట్టి ప్రస్తావించకుండా ఆయన వ్యాఖ్యానించారు.

# గోదావరి నదిలో మునిగి నలుగురు మృతి.. బాసరలో విషాదం

- మొదటి పేజి తరువాయి

నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రం వద్ద ఆదివారం ఉదయం ఈ విషాదం చోటుచేసుకుంది. నదిలో స్నానానికి దిగిన భక్తులు గల్లంతవడం చూసి అక్కడున్న వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన నది వద్దకు చేరుకున్న పోలీసులు.. గజ ఈతగాళ్లతో రెస్క్యూ చేపట్టారు. స్థానిక అధికారులు కూడా అక్కడికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లు నలుగురి మృతదేహాలను ఒడ్డుకు చేర్చారు. గల్లంతైన మరొకరి కోసం ఇంకా గాలిస్తున్నారు. కాగా, మృతులంతా హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ వాసులని, అందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు.

# అవార్డుల వేడుకలు మిస్ అవ్వొద్దు

- మొదటి పేజి తరువాయి

ఆ మేరకు ఓ కమిటీ ఏర్పాటైంది. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం కష్టమైన పని. వేడుకలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు. సీఎం ఒక గంట కేటాయించారు. కానీ, ప్రోగ్రామ్ ప్లానింగ్ నాలుగున్నర గంటలుగా ఉంది. అందుకే రేవంత్ గారు వేడుకకు వచ్చాక.. పరిస్థితి వివరించి, ఇంకా ఎక్కువ సమయం ఉండాలని వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశా. 'ఎంతసేపు ఉండాలి?' అని అడిగారు. పూర్తయ్యే వరకూ ఉంటే చాలా హ్యాపీ సర్ అని చెప్పా. అలా 2:15 గంటల పాటు అక్కడ ఉన్నారు. సీఎం చేతుల మీదుగా అవార్డులను అందుకున్న వారంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఈ పురస్కారాల వేడుక విషయంలో మాకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు"

"త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ఇస్తుంది. ప్రభుత్వం నుంచి అవార్డులు వస్తున్నాయంటే.. చాలా జాగ్రత్తగా వాటిని స్వీకరించాలి. ఎక్కడున్నా, షూటింగ్‌తో బిజీగా ఉన్నా రావాలి. ప్రభుత్వంతో

ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వారందరిదీ. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు.. మీ డైరీల్లో నోట్ చేసుకుని, మీకు వచ్చిన అవార్డు తప్పకుండా స్వీకరించండి. చిత్ర పరిశ్రమకు ఇది నా విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని అనుకుంటున్నా" అని పేర్కొన్నారు. వేడుకకు హాజరై, విజయవంతం చేసిన వారందరికీ ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ధన్యవాదాలు తెలిపారు.

# రండి... మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి

- మొదటి పేజి తరువాయి

మన జీవన విధానం కావాలి. ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. రండి%ొ% మీరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనండి. యోగాను జీవితంలో భాగం చేసుకుందాం%ొ% ఆరోగ్యంగా జీవిద్దాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

"ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో మన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్నారు. రికార్డు స్థాయిలో నిర్వహించే ఈ వేడుకను విజయవంతం చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాను. యోగా వ్యాయామం మాత్రమే కాదు మన జీవన విధానం అని చాటిచెప్పండి" అని నారా లోకేశ్ వివరించారు.

# మాజీ సీఎం విజయ్ రూపానీ మృతదేహం గుర్తింపు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర విమాన ప్రమాదంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటన జరిగిన మూడు రోజుల అనంతరం, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు ధృవీకరించారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆయన భౌతికకాయాన్ని నిర్ధారించినట్లు గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ వెల్లడించారు.

విజయ్ రూపానీ కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన నమూనాలతో, ప్రమాద స్థలంలో లభ్యమైన ఓ మృతదేహం డీఎన్ఏ సరిపోలిందని, దీంతో అది రూపానీదేనని నిర్ధారించుకున్నామని సంఘ్వీ తెలిపారు. అనంతరం ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ విమాన ప్రమాదం అత్యంత తీవ్రమైనది కావడంతో అనేక మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. దీంతో మృతుల గుర్తింపు ప్రక్రియ సవాలుగా మారింది. ఇప్పటివరకు మొత్తం 32 మంది మృతుల డీఎన్ఏ నమూనాలు వారి కుటుంబ సభ్యుల జన్యు నమూనాలతో సరిపోలినట్లు అధికారులు తెలిపారు. గుర్తింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగిస్తున్నారు. డీఎన్ఏ పరీక్షలకు సమయం పడుతుండటంతో మృతదేహాల గుర్తింపులో కొంత జాప్యం జరుగుతోందని వైద్యులు వివరించారు. ఈ నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న నిమిషాల వ్యవధిలోనే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 274 మంది వరకు మరణించారు.

# దాడులు చేస్తే..అమెరికా ఫోర్స్ మొత్తం మీపై అటాక్ చేస్తాయి

- మొదటి పేజి తరువాయి

ఏ రూపంలోనైనా అమెరికాపై దాడి చేస్తే అమెరికా సాయుధ దళాల పూర్తి బలం,శక్తి ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో దాడి చేస్తుందని అన్నారు. ఇటీవల ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో అమెరికా ప్రమేయాన్ని ఆయన ఖండించినప్పటికీ ఇజ్రాయెల్‌కు తన మద్దతును స్పష్టం చేశారు. ఇరాన్ మరింత దూకుడుగా వెళ్లొద్దని హెచ్చరించారు. ఇరాన్ దాడి చేస్తూనే ఉంటే పరిస్థితి మరింత దిగజారిపోతుందన్నారు. ఈ రక్తపాత వివాదాన్ని ముగించడానికి ఇరాన్ ,ఇజ్రాయెల్ మధ్య సులభంగా ఒక ఒప్పందం కుదరవచ్చని కూడా ట్రంప్ అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య దాడులు, ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి ఇరాన్ పై ఇజ్రాయెట్ భారీ ఎత్తున క్షిపణి దాడులు చేసింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ కు సాయం చేస్తుందని అమెరికాతో ఆరో దఫా చర్చలు ఇరాన్ రద్దు చేసుకుంది. ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్ లో ఈ విషయంపై స్పందించారు. అయినప్పటికీ ఇరాన్,ఇజ్రాయెల్ మధ్య సులభంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని ఈ వివాదాన్ని ముగించగలనని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం(జూన్15) ఇరాన్‌ను అమెరికా ఆస్తులపై ప్రతీకారం తీర్చుకోవద్దని హెచ్చరించారు. ఇరాన్ మనపై ఏ విధంగానైనా, రూపంలోనైనా దాడి చేస్తే, అమెరికా సాయుధ దళాల పూర్తి బలం ,శక్తి ఇంతకు ముందు ఎన్నడూ చూడని స్థాయిలో మీపైకి వస్తుంది" అని ట్రంప్ ట్రూత్ సోషల్ రాశారు. ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్‌లోని ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. అంతేకాదు ఇరాన్‌లోని బుషెహర్ ప్రావిన్స్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వాయువు ప్రాసెసింగ్ యూనిట్‌ను దాడి చేసిన క్రమంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతీకారంగా ఇజ్రాయెల్ నగరాలైన తామ్రా, బాట్ యామ్,రెహోవోట్‌లలో కనీసం పది మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. తామ్రాలో నలుగురు మరణించగా, బాట్ యామ్‌లో ఆరుగురు మరణించినట్లు రిపోర్ట్స్ చెబుతున్నాయి.

ఇరాన్ అణు కేంద్రాలు, శాస్త్రవేత్తలు ,ఉన్నత సైనిక అధికారులను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ ఆపరేషన్ రైజింగ్ లయన్‌కు ప్రతిస్పందనగా.. టెహ్రాన్ ఆపరేషన్ ట్రూ ప్రామిస్ 3ని ప్రారంభించింది. ఇరాన్ దాడులు శనివారం రాత్రి ప్రారంభమై తెల్లవారుజామున కొనసాగాయి. మరోవైపు ఇజ్రాయెల్ టెహ్రాన్ పై బాంబులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ క్షిపణి దాడుల్లో 29 మంది పిల్లలు సహా కనీసం 60 మంది మరణించారని ఇరాన్ అధికారులు తెలిపారు. ఉత్తర ఇజ్రాయెల్‌లోని ఒక ఇంటి సమీపంలో జరిగిన దాడిలో ముగ్గురు మహిళలు మరణించగా పది మంది గాయపడ్డారు.

దీనికి ప్రతిస్పందనగా టెహ్రాన్ ఇజ్రాయెల్‌పై కొత్త క్షిపణుల దాడి చేసింది. ఇజ్రాయెల్ పై ఇరానియన్ క్షిపణులు జరిపిన దాడిలో గలిలీ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనంలో ధ్వసమైంది. నలుగురు మృతిచెందారు.

ఇరాన్, ఇజ్రాయెల్ దాడులు, ప్రతీకార దాడుల క్రమంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ లోని అమెరికా సైనిక స్థావాలపై జరిగితే తీవ్ర పరిణామాలుంటాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న క్రమంలో ట్రంప్ హెచ్చరికలు చేశారు. తమపై దాడికి అమెరికా బలగాలు సాయం చేస్తున్నాయని ఇరాన్ ఆరోపిస్తున్న క్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ రూపంలోనైనా అమెరికాపై దాడి చేస్తే అమెరికా సాయుధ దళాల పూర్తి బలం,శక్తి ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో దాడి చేస్తుందని అన్నారు.

### దేశంలో నెంబర్ వన్ సీఎం

# అంటే చంద్రబాబే

- మొదటి పేజి తరువాయి

అందుకోసం వేచిచూడాలి. చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. హైదరాబాద్ ను ఆయన అభివృద్ధి చేసిన తీరు అందుకు నిదర్శనం. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ వచ్చారు... కాదనడంలేదు... కానీ హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి నిర్మాణాలతో ఒక ఆర్కిటెక్చర్ మ్యాప్ ను ఏర్పాటు చేసింది మాత్రం చంద్రబాబే. ఇవాళ ఏపీ అభివృద్ధి అంటే ఒక పరీక్ష వంటిది. దాదాపు ఎడారి వంటి ప్రాంతాన్ని సుభిక్షంగా తయారుచేయాలంటే ఆయనకు సమయం ఇవ్వాలి... మనమందరం సహకరించాలి. మనుషులు అన్న తర్వాత తప్పులు ఉంటాయి.. ఎవరూ పర్ఫెక్ట్ కాదు. అయితే ఆ తప్పు పెద్దదా, చిన్నదా అనేది చూడాలి. పెద్ద తప్పు అయితే మాట్లాడాలి, చిన్న తప్పు అయితే పట్టించుకోకూడదు. గత ప్రభుత్వం తప్పులు చేయలేదా? వాళ్లు కొన్ని మంచి పనులు చేశారు, కొంత చెడు కూడా జరిగింది. మనకు మోదీ గారి సహకారం ఉంది. ఆయన అండను వీలైనంతగా ఉపయోగించుకోవాలి" అని సుమన్ పేర్కొన్నారు.

## తల్లికి వందనం పథకం కింద ప్రతి తల్లి అకౌంట్లో జమ : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** సూళ్లూరుపేట. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం లో భాగంగా ప్రతి తల్లి అకౌంట్లో నగదు జమ అవుతుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పార్టీ క్యాంప్ ఆఫీసు నందు మీడియా సమావేశం నందు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మంది తల్లులకు నగదు జమవుతుందని, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు అమ్మకు వందనం పథకం కింద నగదు పడుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 47 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి పడిందని, మిగిలిన విద్యార్థులకు పడలేదని తెలిపారు. మన రాష్ట్రం ఆర్థికంగా వెనకబడి ఉన్నా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటు అభివృద్ధి ఇటు సంక్షేమం, రాజధాని అమరావతి, పోలవరం ఇలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలవుతుందని, ప్రతి మహిళ జిల్లాలో ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కలుగుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం సూపర్ సిక్స్‌లో భాగమేనని వైసీపీ నాయకులు మాత్రం అసలు సూపర్ సిక్స్ అమలే కాలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని ఇకనైనా అలాంటి అబద్ధపు మాటలు చెప్పడం మానుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మండలనాయకులు ఆకుతోట రమేష్,సంచి కృష్ణయ్య, విజయ్ కుమార్ నాయుడు, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 15 :** మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు లో సుబ్బారావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రాథమిక విద్య అభ్యసించిన పాఠశాల.. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ పాఠశాలలో రూ.13 లక్షలతో చేపట్టనున్న మరమ్మతు పనులకు నందికొట్కూరు ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్ నిధుల కింద 13 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, రూమ్ సీలింగ్, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, తదితర 5 ముఖ్యమైన పనులను చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.... అదేవిధంగా హెడ్ మాస్టర్ తన దృష్టికి తీసుకుని వచ్చిన మిగిలిన పనులను కూడా 2 నెలల్లో శాంక్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.

తాను చదివిన పాఠశాలలో ప్రతిరోజు రెండు గంటల పాటు క్రికెట్ ఆడేవాడినని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. పిల్లలు పాఠశాల సమయం అయిపోయిన తర్వాత క్రీడల్లో కాసేపు పాల్గొని ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 2 వేల 600 పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు... మనం చదువుకున్న పాఠశాలకు, చదువుకునే రోజులలో సాయం చేసిన వ్యక్తులకు తిరిగి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలన్నారు... పి4 కార్యక్రమంలో భాగంగా 69 మందిని మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలకు టై అప్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు నగరంలో 4 కోట్ల రూపాయలతో నిర్మించిన స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

నందికొట్కూరులో ఉన్న డిగ్రీ కళాశాలలో కూడా పెయింటింగ్ పనులు చేయించడం జరిగిందన్నారు... మనం చదువుకున్న పాఠశాలకు, పేదరికం లో ఉన్న ప్రజలకు మన వంతు సాయం చేయాలని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కలెక్టర్ గారు ఆయన చదివినటువంటి పాఠశాలను గుర్తుపెట్టుకుని అభివృద్ధి చేయడం అనేది చాలా గర్వించదగ్గ విషయమన్నారు.. నందికొట్కూరు ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్‌కి సంబంధించిన పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయన్నారు. పదోతరగతి

తరువాయి 6లో..

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



**బనగానపల్లి పెన్ పవర్ జూన్ 15 :** ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరిం చేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి వేధిస్తే చర్యలు తప్పవు

### - జూనియర్ సివిల్ జడ్జి లిఖిత హెచ్చరిక




**పలమనేరు జూన్ 15,(పెన్ పవర్) :** తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి వేధిస్తే, చట్టరీత్యా నేరమని అటువంటి వ్యక్తుల పై సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 ప్రకారం చర్యలు తప్పవని పలమనేరు కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి లిఖిత హెచ్చరించారు. ఆదివారం పట్టణం లోని పలమనేరు పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2007వ సంవత్సరం వయోవృద్ధుల కోసం సీనియర్ సిటిజన్ల కోసం రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ చట్టం ప్రకారం ఎవరైనా పిల్లలు తమ తల్లిదండ్రుల నుండి ఆస్తులను రాయించుకొని నిరాదరణ చేస్తే, తిరిగి ఈ చట్టం ద్వారా సదరు ఆస్తులను, తల్లిదండ్రులు వారి పిల్లల నుండి ఈ చట్టప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిబ్యూనల్ ను ఆశ్రయించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. సీనియర్ సిటిజెన్లకు, వయోవృద్ధులకు పోషణ,సంరక్షణ, వైద్యసేవలు, నివాస సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు.పలమనేరూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్ మాట్లాడుతూ .. సీనియర్ సిటిజెన్లను, వయోవృద్ధులను సంరక్షించాల్సిన బాధ్యత వారి పిల్లలతోపాటు మనుమల్లు, మనమరాళ్లు, కోడళ్ళకు కూడా బాధ్యత ఉందన్నారు.60 సంవత్సరాలు పైబడిన వారందరూ సీనియర్ సిటిజెన్లుగా గుర్తింపబడతారని, తమ వయస్సు నిర్ధారణ పత్రాలను తీసుకెళ్లి సమీపంలోని గ్రామ సచివాలయ కార్యాలయాలలో కూడా సీనియర్ సిటిజన్ కార్డులు పొందవచ్చు అన్నారు. బాధితులు ఎక్కడ నివాసం ఉంటే ఆ ప్రాంతంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని న్యాయం కోసం ఆశ్రయించవచ్చు నన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది అరిఫుల్లఖాన్, పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ స్వర్ణతేజ, పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పిళ్లై ,పిపియస్ సభ్యులు ఆనందబాబు, సిద్దయ్య, నరసింహులు, శ్రీపురం సీతారామయ్య ఇతర ఎన్జీవో సభ్యులు,పిపిఎస్ సభ్యులు,రిటైర్డ్ ఉద్యోగులు,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తి నిత్య జీవితంలో యోగ ఒక భాగం

### ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం



**చిత్తూరు పెన్ పవర్ జూన్ 15 :** వ్యక్తి నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు ఆదివారం కుప్పం నియోజక వర్గం కుప్పం మండలం కంగుంది కోటలో యోగా అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పాల్గొన్నారు. ఆదివారం కుప్పం నియోజక వర్గం కుప్పం మండలం కంగుంది కోటలో యోగా అవగాహన కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా... యోగ గురువు బాబు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు.. డాక్టర్ సురేష్ ఆర్గనైజర్ సెక్రటరీ. రీజనల్ డైరెక్టర్ టూరిజం రమణ ప్రసాద్.ఆర్డిఓ కుప్పం శ్రీనివాసులు రాజు.. డి ఎస్ డి ఓ బాలాజీ జిల్లా పర్యాటకశాఖ అధికారి గౌరీ.. సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్. తదితరులు పాల్గొన్నారు



ఈ సందర్భంగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా జరుపుకోవడం జరుగుతుందని , కానీ ఈసారి జరిగే 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో విశాఖపట్నం నందు జరుపుకోవడం ఒక ప్రత్యేకతను సంతరించుకుంటోందన్నారు. అందులో భాగంగా మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మనం ప్రారంభించి వదిలేయకుండా ప్రతినిత్యం యోగా కార్యక్రమాన్ని దినచర్యలో భాగంగా అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు. అలాగే కుటుంబ పెద్దగా ఉన్నటువంటి వ్యక్తి యోగా చేస్తే వారి పిల్లలకు చిన్నప్పటినుండి అలవాటుగా మారుతుందని తెలిపారు. తద్వారా మీ ఆరోగ్యం,మీ కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీకాళహస్తీశ్వరాలయం



**శ్రీకాళహస్తి. పెన్ పవర్ ప్రతినిధి. జూన్ 15 :** శని, ఆదివారం, స్కూల్స్ ఓపెనింగ్ కావడంతో శనివారం శ్రీకాళహస్తీశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండడంతో ఆలయంలో వారిని అదుపు చేయడంలో సిబ్బంది అవస్థలు పడ్డారు. రానున్న రోజుల్లో ఆలయం భక్తుల బాగోగుల కోసం సరైన పద్ధతుల్లో రూపకల్పన చేయవలసి ఉందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## డివైడర్‌ను కారు ఢీకొని 9 మందికి గాయాలు



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న పెన్నేపల్లి గ్రామ సమీపంలోని 71వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి కారు ఐరన్ డివైడర్ను ఢీకొన్న ప్రమాదం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మిర్యాలగూడకు చెందిన వీరు తిరుమల దేవస్థానం దర్శించుకుని, కాణిపాకం కు వెళ్లి అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు. డ్రైవర్ మధుసూదన రెడ్డి (37) సతీష్ రెడ్డి(41) జానకి రెడ్డి (59) వరమ్మ (51) కలమ్మ (45) సరిత (38) కృష్ణమ్మ(43) పిల్లలు సహర్ష(10) హంసిని (7) గాయాలకు గురయ్యారు. పిల్లల పరిస్థితి కొంత తీవ్రంగా ఉండడంతో ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏడుగురు పరిస్థితి ప్రమాదకరంగా లేకుండా స్వల్ప గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ 108 వాహనం, నేషనల్ హైవే 1033 అంబులెన్స్ లో నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ కేసును పెళ్లకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ధ్వజారోహణంతో ముగిసిన

## శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**అప్పలాయగుంట తిరుపతి పెన్ పవర్ జూన్ 15 :** శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7.00 - 07.30 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవనతం చేసి ధ్వజారోహణం నాడు ఆహ్వానించిన సకల దేవతలను సాగనంపారు. దీంతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం.

**వైభవంగా చక్రస్నానం :**

అంతకు ముందు ఉదయం 08.00- 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం చేపట్టారు. తదుపరి 9.15 - 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం 4.00- 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరిగింది. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే ఎలా పుట్టింది.. ఎందుకు జరుపుకోవాలి.. చరిత్ర ఏం చెబుతోంది..

### - డాక్టర్ నూకల ఫణీష్ కుమార్




**అన్నమయ్య పెన్ పవర్ జూన్ 15 :** నాన్న శ్రమజీవి.. కుటుంబ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేస్తూ అలుపెరుగని పోరాటం చేస్తాడు. కుటుంబ బాధ్యతలు మోస్తూ.. తన జీవితంలోని సంతోషాలను కోల్పోతాడు. తన ఇష్టాలు మర్చిపోయి.. తన వారి కోసం ఆలోచిస్తూ బతికేస్తాడు. తన పొట్టకట్టుకుని పిల్లల కడుపు నింపేందుకు అహోర్నిశలు కష్టపడుతుంటాడు. అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది. తల్లి నవమోసాలు మోసి బిడ్డకు జన్మనిస్తే.. ఆ బిడ్డను జీవితాంతం తండ్రి చూసుకుంటాడు. అయినా సమాజంలో తల్లికి దక్కిన ప్రేమ.. ఎందుకో తండ్రికి లేదనిపిస్తుంటుంది. అమ్మ జన్మనిస్తే.. నాన్న జీవితాన్ని ఇస్తాడు. అమ్మ కంటికి రెప్పలా చూసుకుంటే .. నాన్న కష్టాలు రాకుండా కావలి కాస్తాడు. అమ్మ కష్టం అందరికీ కనిపిస్తే.. నాన్న కష్టాన్ని గుండెల్లో దాచేసుకుంటాడు. అలుపెరగని సైనికుడై జీవన పోరాటం చేస్తాడు. తన అలసటని కూడా కనపడనీయకుండా బతుకుబండిని నడిపిస్తాడు. కుటుంబ కోసం తన జీవితాన్ని ధారబోసే తండ్రి ప్రేమ, త్యాగానికి గుర్తుగా ప్రతి యేటా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ ఏడాది (2025) ఫాదర్స్ డే జూన్ 15వ తేదీన వచ్చింది. అసలు ఫాదర్స్ డే ఎక్కడ..? ఎప్పుడు..? ఎలా మొదలైంది.. దాని చరిత్ర ఏంటి అనే విషయాలు తెలుసుకుందాం.

**జూన్ 15న ఫాదర్స్ డే :** మనకు జీవితాన్ని ఇచ్చిన అమ్మా,నాన్నల్ని ప్రతిరోజు ప్రేమిస్తాం.. గౌరవిస్తాం. వారికి సంబంధించిన ప్రతి విషయాన్ని గుర్తు పెట్టుకుంటాం. ఒకప్పుడు మనకు తెలియని ఫాదర్స్ డే, మదర్స్ డే లు మన సంస్కృతిలో భాగమైపోయాయి. ఇండియాలో కూడా ఈ సెలబ్రేషన్స్‌కి ఇంపార్టెన్స్ బాగా పెరిగిందనే చెప్పాలి. ఫాదర్స్ డే ఏటా జూన్ నెలలో వచ్చే మూడవ ఆదివారం జరుపుకుంటారు. ఈ సంవత్సరం జూన్ 15న ఫాదర్స్ డే. మన ఎదుగుదలకు కారణమైన తండ్రికి శుభాకాంక్షలు చెప్పడం.. బహుమతులు ఇవ్వడం.. వారి ఆశీస్సులు అందుకోవడం చేస్తారు.

**ఫాదర్స్ డే చరిత్ర.. :** ఫాదర్స్ డే జరుపుకోవడం వెనుక చరిత్ర ఉంది. మొదటగా యునైటెడ్ స్టేట్స్‌లో ఫాదర్స్ డే జరుపుకున్నారు. 1909లో సొనోరా అనే మహిళ సెంట్రల్ మెథడిస్ట్ చర్చిలో జరిగిన మదర్స్ డే సెలబ్రేషన్స్‌కి వెళ్తున్నప్పుడు పాదర్స్ డే జరపాలని ఆలోచన వచ్చిందట. సొనోరా తల్లి 16 సంవత్సరాల వయసులో చనిపోయిందట. ఆమె తండ్రి

తరువాయి 6లో..

## జిల్లా స్థాయి జూనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపిక



**పలమనేరు జూన్ 15(పెన్ పవర్) :** జూనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపిక లో చిత్తూరు జిల్లాకు చెందిన జూనియర్ ఫుట్ బాల్ క్రీడాకారుల ఎంపికను జరిపినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హేమంత్ రెడ్డి, కార్యదర్శి కిశోర్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో జరిపిన సెలెక్షన్స్ నందు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సి.ఎస్.నవీన్ కుమార్, అంజాద్, జలాల్, కోచ్ విక్కీ, కిరణ్,జాకీర్, సాగర్, హరీష్ పాల్గొన్నారు.

## పంచాయతీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తా

### - ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి



**పలమనేరు జూన్ 15,(పెన్ పవర్) :** మండలం లోని కొలమాసనపల్లి పంచాయతీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పంచాయతీ పరిధిలోని దుగ్గిన వారిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు గంగ జాతరలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయనకు కొలమాసనపల్లి పంచాయతీ టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే అమర్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కాసేపు ముచ్చటించారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలపై పలు అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గణేష్,మాజీ జడ్పిటిసి వెంకటరత్నం, మాజీ సర్పంచ్ హేమ సుందరం, సీనియర్ నాయకులు జగదీష్,బాబు, సెల్వరాజు,షరీఫ్, వెంకటేష్ తెలుగు యువత విభాగం నాయకులు నరేష్, వినోద్,వెంకటేష్, సునీల్,దయ, దేవేంద్ర,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 15 :** ఈ నెల 16వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో సోమవారం ఉ.9:30 గం.లకు ప్రారంభం కావాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉ.10:30 గం.లకు మార్పు చేశామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని "meekosam.ap.gov.in" వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని... ఉదయం 10-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ జి.విద్యాధరి

**చిత్తూరు, పెన్ పవర్ జూన్,15 :** ఈనెల 16 వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ జి విద్యాధరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 16.6.25 తేదీన ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారులి. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అప్పుల బాధతో ఆత్మ హత్య చేసుకొని వ్యక్తి మృతి



**బంగారుపాళ్యం /పెన్ పవర్/ జూన్ 15 :** బంగారు పాళ్యం మండలం, వేపనపల్లి గ్రామానికి చెందిన జి.రవి (52 సంవత్సరం) వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, ఇతను తన గ్రామంలో కొత్తగా ఇల్లు నిర్మించుకుని దానికి చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఈ దినం ఎనిమిది గంటలకి బంగారుపాళ్యం మండలం, రాగి మానుపెంట గ్రామ సమీపంలో గల బాబు నాయుడు మామిడి తోటలో గుర్తు తెలియని పాయిజన్ తీసుకొని పడి ఉండగా అతనిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం చిత్తూరుకి తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు చిత్తూరు డాక్టర్లు పరీక్ష చేసి ఈ దినం 10.16 ఎమ్ కు చనిపోయినట్లు రవి భార్య జి.జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టీ.ప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## నవనారసింహ క్షేత్రాల్లో హిందూ ధర్మ స్వరాజ్య యువకుల అవగాహన






**నంద్యాల పెన్ పవర్ జూన్ 15 :** నంద్యాల జిల్లాలోని అహోబిల నవనారసింహ క్షేత్రాల పరిసర ప్రాంతాల్లో హిందూధర్మ స్వరాజ్య సభ్యులు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే భక్తులకి మన దేవాలయాలను దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన సంస్కృతీ సంప్రదాయాలను మనం మాత్రమే కాపాడుకోగలం అని, భక్తులకి అవగాహన వచ్చేలా, ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ స్వరాజ్య నిర్వాహకులు మాట్లాడుతూ, పరిశుభ్రంగా లేని దేవాలయాలను పరిశుభ్రం చేయడమే మనందరి వంతు అంటూ, దేవాలయాల దర్శనానికి కేవలం సంప్రదాయ దుస్తులను మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకోవాలని దేవాలయ కమిటీకి వారు సూచించారు.

ఈ కార్యక్రమంలో హిందూ యువకులు, పలువురు భక్తులు చురుగ్గా పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ వికసిత భారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం



**ధర్మవరం, పెన్ పవర్ జూన్ 15 :** నరేంద్ర మోడీ వికసిత భారత్ లో ప్రతి ఒకరు భాగస్వామ్యం కావాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పార్టీ కార్యాలయంలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా చేపడుతున్న వికసిత భారతదేశపు అమృతకాలం సేవాస పరిపాలన పేదల సంక్షేమానికి సంక్షేమానికి 11 సంవత్సరాలు కార్యక్రమంలో భాగంగా వికసిత భారత్ 2047 ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చైతన్యవంతుడైన భారత పౌరుడిగా 2047 నాటికి వికసిత భారత్ కోసం పాటుపడాలని కోరారు.భారత దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, ఘనమైన వారసత్వాన్ని కొనసాగించాలని వారు కోరారు. అవినీతిరహిత వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలియజేశారు. మహిళల గౌరవ మర్యాదలు పెంచుతూ వారి సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దేశభక్తి గల పౌరుడిగా ప్రతి ఒక్కరూ దేశానికి సేవ చేయాలని దేశసేవే అత్యున్నత సేవగా ప్రతి ఒక్కరూ భావించాలని కోరారు.వికసిత భారత్ 2047 కలను సాకారం చేసుకోవడానికి కృషి చేస్తానని తన మన ధనముల ద్వారా మనస్ఫూర్తిగా సహకరిస్తామని బిజెపి నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేపడుతున్న పరిపాలనను స్ఫూర్తిగా తీసుకొని ధర్మవరం నియోజకవర్గాన్ని మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర పార్టీ ఇచ్చినటువంటి అన్ని రకాల కార్యక్రమాలను ప్రతి గడపకు చేర్చాల్సిన బాధ్యత కార్యకర్తల మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా. చంద్రశేఖర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, రూరల్ అధ్యక్షుడు గొట్లూరు. చంద్ర, శంకర చంద్రశేఖర్, పోతు కుంట రాజు, నబి రసూల్, వడ్డే శ్రీనివాసులు మహాలక్ష్మి, రాధమ్మ, ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ,సోమ్లా నాయక్, గొట్లూరు అనిల్, శారదమ్మ, నాగభూషణ, మల్లికార్జున, చెన్నా ఆదినారాయణ, వేణు, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ప్రభాకర్ నాయుడు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే






**కావలి పెన్ పవర్ - జూన్ 15 :** ప్రజా వైద్యులు,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఎన్,ప్రభాకర్ నాయుడు జన్మదిన వేడులులు ఆదివారం కావలి పట్టణంలోని డాక్టర్ ప్రభాకర్ వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కి ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన డాక్టర్ ప్రభాకర్ నాయుడు,హాస్పటల్ సిబ్బంది,వార్డు నాయకులు. జన్మదిన కేక్‌ను ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కేక్ కట్ చేసి డాక్టర్ ప్రభాకర్ నాయుడు కి తినిపించారు. అనంతరం ప్రభాకర్ నాయుడుని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే ప్రభాకర్ నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంతోమంది పేద వాళ్లకు ఉచిత వైద్యం అందించిన మహానుభావుడు అని.డాక్టర్ వృత్తిలో రాజకీయాల్లో మంచి పేరు తెచ్చుకున్న ప్రభాకర్ నాయుడు కి కావలి నియోజకవర్గం ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని కావలి నియోజకవర్గం ఆయన చేసిన సేవలు మరువలేవని తెలిపారు. డాక్టర్ గా రాజకీయంగా ఫ్యామిలీ పరంగా సక్సెస్ ఆయన ఘనత ప్రభాకర్ నాయుడు కి దక్కుతుందన్నారు . ఆస్తులు కర్పూరంల కరిగిపోయిన పేదవాళ్లకు సేవ చేసిన మహోన్నత వ్యక్తి ప్రభాకర్ నాయుడు అని తన హాస్పటల్లో ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరికి కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని ఉద్యోగస్తులకు ఇవ్వటం చాలా సంతోషకరమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గం లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరిస్తానని, కావలి ని కాపు కాస్తానని తెలిపారు. డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ..నా పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని.నా జీవితంలో ఎంతోమంది నాయకులను చూశారని కావ్య క్రిష్ణారెడ్డి లాంటి నిజాయితీ గల రాజకీయ నాయకున్ని చూడలేదని అన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య క్రిష్ణారెడ్డి తోనే సాధ్యమని ఇలాంటి నాయకుడు దొరకటం నియోజకవర్గ ప్రజల అదృష్టమని..గెలిచిన సంవత్సరం రోజుల్లోనే కావలి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసి చూపించాడు..డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి ఎప్పుడు మేము అండగా ఉంటామని తెలియజేశారు.



వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి చక్రస్నానం

## పుష్పగిరిలో లకులిశ విగ్రహం ప్రత్యేకం




**కడప పెన్ పవర్ జూన్ 15 :** వల్లూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ, పంచనది క్షేత్రం పుష్పగిరి లోని శ్రీవైద్యనాథ స్వామి ఆలయంలో ఉన్న వీరగల్లుల సముదాయంలో లకులిశ విగ్రహం రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేకమని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు. లకులిశ అంటే కర్రను పట్టుకున్న ఈశ్వరుడు అని అర్థమని ఆయన చెప్పారు. లకులిశున్ని గుర్తించడానికి ఈ విగ్రహం ప్రత్యక్ష సాక్ష్య మన్నారు. ఈ విగ్రహం 9వ శతాబ్దంలోని రాష్ట్ర కూటుల కాలంలోనిదని వివరించారు. శతాబ్దం, కాలం గురించిన విషయాలను ప్రముఖ స్తపతి, వాస్తు శిల్పకళా వచస్పతి ఈమని శివనాగిరెడ్డి తనకు చెప్పారని వెల్లడించారు. లకులిశ పాశుపత శైవ వ్యవస్థాపకులని, పాశుపత సూత్ర గ్రంథాన్ని రచించింది ఈయనేనని రచయిత చెప్పారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలోని ఈ లకులిశ విగ్రహాన్ని తప్పకుండా సందర్శించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర మంత్రి పొంగురు నారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి నవీన్ కుమార్




**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకి జన్మదినం సందర్భంగా వేడుకల్లో జనసేన నాయకులు పసుపులేటి నవీన్ కుమార్ పాల్గొని శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మ వార్ల ప్రసాదం అందజేసి కలంకారి శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో నారాయణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోమాతకు విన్నూత్న తరహాలో అంత్యక్రియలు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** నోరులేనిగోమాతకు విన్నూత్న తరహాలో అంత్యక్రియలు జరిపి తన ప్రేమానురాగాలను చాటు కున్న రైతు ఉదంతం చోటు చేసుకుంది. ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ఓ కుటుంబం తర తరాలుగా పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఆయన వద్ద ఓ గోమాత 20 సంవత్సరాల పాటు సేవలందించి, శేఖరాయాదవ్ కుటుంబాన్ని పెంచి పోషించింది. తన పాలతో ఆ కుటుంబం ఎన్నో శుభ కార్యలను చేసింది. ఆ గోవు ద్వారా 18 ఈతల్లో 9 పెయిదూడలు 9 కోడే దూడలకు జన్మనిచ్చింది. తన సంతతిని పెంచుకోవటమే కాకుండా శేఖరాయాదవ్ కుటుంబాన్ని పోషించింది. శనివారం ఆ గోవు మృతి చెందడంతో ఆ కుటుంబం తల్లడిల్లి పోయింది. మహిళలు భారీ ఎత్తున పోగై గోమాతకు మనిషి చనిపోతే ఎలా సంప్రదాయ బద్ధంగా సంస్కారాలు చేస్తారో అలాగే ఖననం చేసారు.

## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో హెూమం



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో సంకటహర చతుర్థి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానంలోని అంజి అంజి కన్యమూల గణపతి ఆలయంలో ఎస్ఎంకే శీను గురుకుల్ ఆధ్వర్యంలో హెూమాలు నిర్వహించారు. ముందుగా గణపతి మూల విరాట్కు విశేష అభిషేకాలు చేసి స్వామివారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బాధితునికి సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 15 :** చంద్రశేఖరపురం మండలంలోని పెద్దగోగులపల్లి గ్రామానికి చెందిన గోగడి వెంకటనారాయణ చౌదరి 15 వ తేదీన సెల్ ఫోన్ పోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోయిన సెల్ ఫోన్ ను కనుగొని రికవరీ చేసి ఆదివారం బాధితునికి అందజేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాధితునికి అందజేయడం పట్ల ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ కు పోలీస్ సిబ్బందికి పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# నా మనసు ఆగి..... ఆలోచించింది

- పెన్ పవర్ కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి






**కడప పెన్ పవర్ జూన్ 15 :** ఒక ఉదయం నా మనస్సు ఆగింది, ఆలోచించింది. ఈ బ్రతుకుకు వేరే అర్థం ఉందా? మన భారత దేశం విశాలమైనది. ఎన్నో రకాల భాషలు, మతాల సముదాయం. మనం భిన్నత్వంలో ఏకత్వాన్ని పాటిస్తాం. కానీ, జరుగుతుందే మిటి? మనలో ఎందుకీ వైరుధ్యాలు? యూరప్, అమెరికా వంటి దేశాలు, వాటి నాగరికత, మన దేశం కంటే ఎన్నోవిధాల మెరుగైన తీరును కనబరుస్తూ ఉంటాయి. ఇదేమి దౌర్భాగ్యం, మన దేశం అలాగ లేదు. మన పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్ లో ఇది ఎందుకు కొరవడింది?

మతం మన సమాజానికి చాలా అవసరం. అన్ని మతాలూ పరమత సామరస్యాన్ని కోరుకుంటాయి. కానీ జరుగుతున్న సంఘటనలు చూస్తే ఎటువంటి పొంతన లేదు. కారణం నా మతం గొప్పది, నీ మతం చిన్నది, - అన్ని మతాలు గొప్పవే. అందరికీ వారి వారి సాంప్రదాయాలు ఉన్నాయి. కానీ ఒకరినొకరు గౌరవించుకోవడం మాత్రం కొరవడింది.

అసలు మతం అంటే ఏమిటి? అది ఒక సాంప్రదాయం. మతం, ఆధ్యాత్మికత, ఒకటితో ఒకటి పెనవేసుకుని ఉంటాయి.

శ్రీ కృష్ణ పరమాత్మ తన గీతలో చెప్పిన ఒక విషయాన్ని గుర్తు చేసుకుందాం.

"సాధి భూతాది దైవం
మామ్, సాధి యజ్ఞంచ!
ఏ విదుః, ప్రయాణకాలే
పి చ!! మామ్, తే
విదుర్యుక్తచేతసః."

(భగవద్గీతలోని సప్తమాధ్యాయం (7వ అధ్యాయం) 30వ శ్లోకం).

దీని ప్రతి పదార్థం ఇలా ఉంటుంది.

యే - ఎవరు, మామ్ - నన్ను, (స-అధిభూత అధి దైవం - )
= నశించే భూతభావములలోనూ,

మారుతున్న జీవ=జీవాత్మ భావములలోనూ వాస్తవంలో నేనే ఉన్నానని (విదుః) తెలుసుకుంటారో, మారుతున్న జీవ -జీవాత్మ భావములలోనూ వాస్తవంలో నేనే ఉన్నాననీ

(స-అధి యజ్ఞంచ) చేయబడే యజ్ఞముల ధ్యేయం వాస్తవంలో నేనే ననీ - విదుః - తెలుసు కుంటున్నారో - తే - అటువంటి, యుక్తచేతసః-

ఇంద్రియాదులచేత చూడబడుతున్నదనుకొనే జగద్భావములయందు వాస్తవమై, విలక్షణమై యున్న నన్ను చూడగలిగిన నిగ్రహ శీలురు , - ప్రయాణం కాలేపిచ - దేహమును విడిచేటప్పుడు కూడా - మామ్ - నన్ను - విదుః

తెలుసుకుంటున్నారు.

(దీనిని ఇంకా వివరంగా చెబితే)

భూతములన్నిటిలో కలుగుతున్న నశించే భూతభావముల న్నిటిలోనూ, మారుతున్న జీవ = జీవాత్మ భావములలోనూ, భూతజీవభావములలో చేయబడే సర్వ కర్మలూ యజ్ఞములలోనూ, వీటికి విలక్షణమై ఉన్నాననీ, అనుస్యూతమై, సదా సర్వత్రా వాస్తవమై నేనే ఉన్నాననీ, ఎవరు ఈ జగద్భావములను నిగ్రహించి తెలుసుకుంటున్నారో, వారు దేహము విడిచి నప్పుడు కూడా నన్ను తెలుసుకుని నా భావము లోనే ఉంటారు, విదేహ కైవల్యమును పొందుతారు, మళ్ళీ జన్మ ఎత్తరు.

సేకరణ: సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి.
పెన్ పవర్ .శ్రీరామచంద్ర మిషన్ కడప
( దీని కొనసాగింపు మరొకమారు త్వరలో )

# డి.ఆర్.విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కావలి పెన్ పవర్ - జూన్ 15 :** డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకుల ను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డిఓ వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను,అవ్వతాతలను,పెద్దలను ప్రేమగా, గౌరవంగా చూచుకోవాలన్నారు.విశ్వోదయ జవహర్ భారతివారు మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపుతున్న రెక్టార్ వినయకుమార్ రెడ్డిని అభినందించారు. నిరుపేద వృద్ధులను ఆదుకోవడం బహు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్,నర్శింగ్ కాలేజి అధ్యాపకురాలు శ్రీదివ్య, రమణయ్య, రంగనాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి మహిళా నేత చెందేటి సుజాత జన్మదిన వేడుకలు





**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత జన్మదిన వేడుకలు ఆదివారం నాయుడుపేట పట్టణంలోని ఆమె కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,తెలుగు మహిళలు చెందేటి సుజాతకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.చెందేటి సుజాత నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులు అధిరో హించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి, బల్లి మధు, న్యాయవాది హరిబాబు,రాఖీ,గాంధీ,బొమ్మ మురళి, చెంచయ్య,తెలుగు తెలుగు మహిళ నాయకులు జె.రేవతి,తుపాకుల కన్నెమ్మ, సంపూర్ణమ్మ, కె.సుజాత, షేక్. కరిష్మా, షేక్.అమీనా తదితరులు పాల్గొన్నారు.

# నాన్న ప్రేమను మరవకూడదు : స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్



**ధర్మవరం పెన్ పవర్ జూన్ 15 :** నాన్న ప్రేమను ఎప్పుడూ కూడా మరవకూడదని బాధ్యతతో నడుచు కోవాలని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు నాన్న దినోత్సవం (ఫాదర్స్ డే) సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాన్న ప్రేమను బాధ్యతలో చూడగలమని తల్లి జీవితాన్ని ఇస్తే, ఆ జీవితానికి దారి చూపేవారు ఒక్క నాన్న మాత్రమే అని తెలిపారు. కుటుంబంలో వచ్చే ఎంతటి కష్టానికి అయినా ముందుండి ఎదుర్కొనే సాహసశీలి అని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం జూన్ 15న ఫాదర్స్ డే ను జరుపుకుంటారని తెలిపారు. బిడ్డను కడుపులో మోషేది తల్లి అయితే, గుండెల మీద పెట్టుకొని జీవితాంతం మోషే వాడు, చూసేవాడు తండ్రి అని తెలిపారు. తండ్రి ప్రేమను పిల్లలకు వ్యక్తపరిచే విధానం పలు విధాలుగా ఉంటుందని తెలిపారు. కుటుంబములోని కూతురు పెళ్లి చేసుకుంటే తండ్రి ప్రేమ ఏంటో తెలుస్తుందని తెలిపారు. కుటుంబంలోని కూతురు ఎప్పుడూ కూడా నాన్ననే ఎక్కువగా ప్రేమిస్తారని తెలిపారు. నాన్నకు కష్టం వస్తే నాన్నతో పాటు కూతురు కూడా బాధపడుతుందని తెలిపారు. కష్టాలలో నాన్నకు కూతురు చేదోడు, వాదోడుగా ఉంటుందని తెలిపారు. కుటుంబములోని తన పిల్లలు తాను కోరుకున్న విధంగా మంచి వ్యక్తులుగా ఎదిగితే ఆ సంతృప్తి సంతోషం తండ్రి కళ్ళల్లో కనిపిస్తుంది అని తెలిపారు. తండ్రి కూతుళ్ళ బంధం ఎంతో అందమైనదని, ఆ ఇద్దరూ ఒకే లక్ష్యంతో నడుస్తూ ఒకరికొకరు ప్రేరణగా మారుతూ సామాజిక మార్పు కోసం కృషి చేస్తారని తెలిపారు. అన్నింట నాన్న ఉన్నాడు అన్న ధైర్యం కుటుంబంలో పిల్లలకు ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. కుటుంబంలో నాన్న నేర్పిస్తాడు, పిల్లలతోపాటు తాను కూడా నేర్చు కుంటాడు అని తెలిపారు. కాబట్టే కుటుంబంలో ఉన్న పిల్లలు తాము తమకున్న దానిలో సంతోష పడుతూ, చదువులో ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే తండ్రికి అదే మంచి గిఫ్ట్ అవుతుందని తెలిపారు. జీవితానికి సుస్థిరబాట వేసిన నాన్న, భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించే కానుక అందించడం మేలు అవుతుందని తెలిపారు. కావున కుటుంబంలోని పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ఆప్యాయత, ప్రేమ, గౌరవం, బాధ్యత తో ఉంటూ వృద్ధాప్యంలో ఆదుకోవలసిన బాధ్యత ఆ కుటుంబంలోని పిల్లలదేనని వారు తెలిపారు. అనాథాశ్రమంలో తల్లిదండ్రులను ఎన్నడూ కూడా చేర్చరాదని, వృద్ధాప్యంలో వారి ప్రేమను కుటుంబంలోని పిల్లలు పొందినప్పుడే జీవితం సుఖమంతమవుతుందని తెలిపారు.

# జర్నలిస్టులకు అండగా యూనియన్ ముందడుగు

- ఎపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి



**సత్యవేడు/తిరుపతి/పెన్ పవర్/జూన్ 15 :** జర్నలిస్టుల సమస్యల పరిష్కరమే అజేండగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ పనిచేస్తూ, జర్నలిస్టులకు అండగా యూనియన్ ముందడుగు వేస్తున్నదని ఏపిఎంఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు వేదికగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నూతన కమిటి మొదటి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లిబాబు రెడ్డి సమావేశంలో కమిటీ సభ్యులు ప్రతిపాదించిన ముఖ్యమైన మూడు అంశాలకు ఆమోదముద్ర వేశారు. అందులో తిరుమల కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లలో స్పష్టంగా తిరుమల కేంద్రం వచ్చే లాగా చూడాలని, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50 శాతం రాయితీకి చర్యలు తీసుకునేలా చూడడం, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇప్పించే విధంగా చర్యలు తీసుకు నేందుకు కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జర్నలిస్టుల అక్రిడేషన్ల ప్రక్రియ చాలా సులభతరంగా ఉండబోతోం దని, పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్లు ఇవ్వాలని ఏపీ ఎంఎఫ్ తరపున ఇప్పటికే రాష్ట్ర సమాచార శాఖకు విన్నవించడం జరిగిందన్నారు. అలాగే ప్రైవేట్ స్కూల్స్ లో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీకి ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆర్డర్ పొందేం దుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ కల్లుపల్లి సురేందర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శివమూర్తి, తిరుపాల్, కోశాధికారి సోమ సుందర్, జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, జయశంకర్, పరంధామ రెడ్డిలతో పాటు సంయుక్త కార్యదర్శులు ముని చంద్రారెడ్డి, సురేష్, కార్యవర్గ సభ్యులు జయచంద్ర, చంద్రకళా రెడ్డి, హిమజశ్రీ, రోషన్, సాయికుమార్, బాలసుబ్రమణ్యం, రామాంజనేయులు, శేఖర్, రజనీకాంత్, బాల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం







**కడప పెన్ పవర్ జూన్ 15 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశానుసారంగా సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హెూం నందు మరియు బృంద ఓల్డ్ ఏజ్ హెూమ్ నందు "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కి చట్టపరమైన సహాయం, చట్టపరమైన అవసరాలు, నల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్) స్కీం 2016, ఉచిత న్యాయ సహాయము, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ గారు వ్యవహరిస్తారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14457 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం 2025 థీమ్: దీర్ఘకాలిక సంరక్షణ సౌకర్యాలలో వృద్ధుల దుర్వినియోగాన్ని పరిష్కరించడం. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రవీణ్ కుమార్, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్, సంస్థ ప్రతినిధులు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# బే వాచ్ టవర్‌ను ప్రారంభించిన మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 15 :** ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ మండలంలోని పాకాల బీచ్ వద్ద ఇటీవల జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, పర్యాటకుల ప్రాణభద్రతకు బీచ్ వద్ద 15 లక్షల రూపాయలతో నిర్మించిన బే వాచ్ టవర్ ను ఆదివారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లు పాల్గొన్నారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వాచ్ టవర్ ద్వారా సముద్రతీరంలో భద్రతా అంశాలను పర్యవేక్షించటం, నీటి ప్రవాహాల ఉధృతిని గుర్తించటం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన వంటి చర్యలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పర్యాటకుడు సురక్షితంగా ఇంటికి తిరిగి వెళ్లే విధంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పర్యాటకులను అప్రమత్తం చేయటానికి బే వాచ్ టవర్ ఉపయోగపడుతుందన్నారు. సింగరాయకొండ, పాకాల బీచ్ ప్రాంతాల్లో గతంలో కొన్ని దుర్ఘటనలు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా నిరోధించేందుకు వాచ్ టవర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ జెండా, సింహతలాటం మొదటి సారిగా నిర్మించటం జరిగిందన్నారు. పోలీస్ కోస్టల్ గార్డ్ సిబ్బంది సమన్వయంతో విధులు, తీరప్రాంత భద్రతపై మరిన్ని చర్యలు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాకాల బీచ్ ప్రస్తుతం జిల్లాలో ఒక ప్రముఖ పర్యాటక ప్రాంతమని, ఇలాంటి ప్రదేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాక, పర్యాటకుల భద్రతా పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అవసరమన్నారు. ఈ వాచ్ టవర్ ద్వారా సముద్రపు ప్రవాహాలు, కెరటాల ఉధృతి వంటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందుతుందని, ప్రమాదాలను ముందే గుర్తించి, రక్షణ చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పర్యాటకులు ఎక్కువగా వచ్చే పాకాల బీచ్ వంటి ప్రదేశాల్లో గతంలో కొన్ని విషాదకరమైన ఘటనలు చోటుచేసుకోవడంతో పలు భద్రతా చర్యలు తీసుకోవటం జరిగిందని, బీచ్ పరిసర ప్రాంతాల్లో పికెటింగ్, పెట్రోలింగ్ జరుగుతోందని, వాచ్ టవర్ ద్వారా సముద్రపు పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని, పోలీస్ లు తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

# సూళ్లూరుపేట టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంను కలసిన రావులపాడు టిడిపి సీనియర్ నాయకులు



**పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం రావులపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మరియు గ్రామస్తులు సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంవత్సర పాలనలో సూపర్ సిక్స్ లో అమలు చేస్తున్న పథకాలు గ్రామాలలో సిసి రోడ్లు అభివృద్ధి, తల్లికి వందనం పలు పథకాల గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనపై ముఖ్యమంత్రి ఆదేశాలతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు : ఎస్ఐ శివ శంకర్




**సోమల/పెన్ పవర్/జూన్ 15 :** డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శివశంకర్ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు కందూరు బస్టాండ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలలో ప్రత్యేక నిఘ ఉందన్నారు. అసాంఘిక కార్యక్రమాలైన జూదం, దొంగతనాలు, గంజాయి అమ్మకాలు, ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉండాలని, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారన్నారు. రోడ్డు రవాణా నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని తెలిపారు. హెల్మెట్లు వేయకుండా డ్రైవింగ్ చేయడం వల్ల, ఆల్కహాలు సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సురేష్, విజయ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

# 'లేబర్ చట్టాలను రద్దు చేయాలి'



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** శ్రీకాళహస్తిలోని అంబేడ్కర్ భవన్లో ఏఐటీయూసీ 3వ మహాసభను ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ర్యాలీ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాయడానికి నూతన లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చిందని నాయకులు హరినాథ్ రెడ్డి, మురళి ఆరోపించారు. ఈచట్టాలతో కార్మికులు 8గంటల పని దినాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, వెంటనే లేబర్ చట్టాలను రద్దు చేయాలన్నారు.

## పోలేరమ్మ తల్లి కరుణ కటాక్షాలు

# ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి



**కొమరోలు పెన్ పవర్ జూన్ 15 :** కొమరోలు మండలం మిట్టమీదిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోలేరమ్మ తల్లి తిరుణాల వేడుకలకు ఆదివారం కొమరోలు మండలం జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి , నాదెళ్ల చిన్న సుబ్బరాయుడు తదితర నేతలు హాజరయ్యారు .ఆ సందర్భంగా వైసీపీ నేతలకు గ్రామ పెద్దలు పోలేరమ్మ తల్లి తిరుణాల కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించి ,ఘన స్వాగతం పలికారు ఆ సందర్భంగా వెంకట నాయుడు వెంగయ్య చౌదరి, చిన్న సుబ్బరాయుడు తదితరులు పోలేరమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా వారు పోలేరమ్మ తల్లి కరుణ కటాక్షాలు మిట్టమీదిపల్లి ప్రజలతో పాటు మండల ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. సాంప్రదాయం ప్రకారం గ్రామాలలో దేవతామూర్తుల ఉత్సవాలు, తిరునాళ్ళు నిర్వహించటం గ్రామాలకు ఎంతో మంచిదని, ఇలాంటి సాంప్రదాయాలను మున్ముందు కూడా కొనసాగించాలని వారు కోరారు. అనంతరం వేద పండితులు నాయకులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి ఆశీర్వదించారు. ఆ గ్రామంలో నిర్వహించిన తేనెటీ విందు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ,ఎంపీటీసీలు షేక్ సుభాని,,తిరుపతి రాజు, వెంకటరమణ పలువురు సర్పంచులు, వైసీపీ నేతలు గోల్కొండ అబ్దుల్ సుభాన్, రామచంద్రుడు, నాగేశ్వరరావు, నరసింహులు ,బ్రాహ్మణపల్లె పంచాయతీలోని వైసీపీ నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్



తిరుపతి, పెన్ పవర్ జూన్15: ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు మరియు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జూన్ నెల 16వ తేదీ (నేడు) సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రతి సోమవారం తప్పక హాజరు కావాలని తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# నాన్నంటే మాకు ఓ ధైర్యం, ప్రాణం

## అందుకే మేమంతా నాన్న వెంటే... ప్రహర్షితా రెడ్డి



కడప పెన్ పవర్ జూన్ 15 : నాన్నంటే ఓ ధైర్యం! నాన్నంటే ఓ బాధ్యత!

నాన్నంటే ఓ భద్రత! అని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ అండ్ తెలంగాణ రీజనల్ డైరెక్టర్ , పెన్ పవర్ రీజినల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ పితృ దినోత్సవం సందర్భంగా వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాన్నల విశిష్టతను సమాజానికి,బిడ్డలకు గుర్తు చేయడమే ఈ రోజు ఉద్దేశ్యమన్నారు. అమ్మకు,బ్రహ్మకు మధ్య వారధి నాన్న. తండ్రి నిరంతరం బిడ్డల బాగోగుల గురించి, వారి బంగారు భవిష్యత్ గురించే ఆలోచిస్తుంటాడు. త్రాగు బోతు తండ్రి కూడా తన బిడ్డ త్రాగుబోతు కావద్దని అనుకుంటాడు. కానీ ప్రస్తుత సమాజంలో కొందరు నాన్నలు వృద్ధాప్యంలో బిడ్డలు పట్టించుకోని కారణంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.భూలోకంలో యమలోకం చూస్తున్నారు. అటువంటి పరిస్థితి రాకూడదన్నదే అంతర్జాతీయ పితృ దినోత్సవం లక్ష్యమని కృష్ణారెడ్డి సంగిరెడ్డి అన్నారు.

# డి.ఆర్.విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కావలి పెన్ పవర్ – జూన్ 15 :** డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకుల ను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డిఓ వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులను,అవ్వతాతలను,పెద్దలను ప్రేమగా, గౌరవంగా చూచుకోవాలన్నారు.విశ్వోదయ జవహర్ భారతివారు మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపుతున్న రెక్టార్ వినయకుమార్ రెడ్డిని అభినందించారు. నిరుపేద వృద్ధులను ఆదుకోవడం బహు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్,నర్సింగ్ కాలేజి అధ్యాపకురాలు శ్రీదివ్య, రమణయ్య, రంగనాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కావలి రెడ్ క్రాస్ బృందానికి అభినందనలు



**కావలి పెన్ పవర్ – జూన్ 15 :** కావలి రెడ్ క్రాస్ బృందాన్ని శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. శనివారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రధానం కార్యక్రమంలో కావలికి రెడ్ క్రాస్కు 5 అవార్డులు సాధించడం పట్ల యంయల్ఏ హర్షం వ్యక్తం చేశారు. కావలి పట్టణంలో రెడ్ క్రాస్ చేపట్టబోయే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని, రాజకీయపార్టీల ప్రమేయం లేకుండా సేవలు అందించాలని అయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఒకేరోజు అత్యధిక రక్తదాతలతో శిబిరం నిర్వహించి ప్రథమ స్థానం సాధించిన టీం సేవియర్స్ అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, ఏ మధుసూదనరావు, మద్దుల నరసింహారావు, బియస్ ప్రసాద్ మరియు యంయస్ఆర్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ రాజ్ కుమార్ చౌదరి పాల్గొన్నారు.

# రొట్టెల పండగ ఏర్పాట్లపై మంత్రి నారాయణ సమీక్ష సమావేశం



**నెల్లూరు ,పెన్ పవర్ – ప్రతినిధి జూన్ 15 :** ప్రసిద్ధ బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగకు ఘనమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో మంత్రి నారాయణ జులై 6 నుండి ప్రారంభమయ్యే రొట్టెల పండుగ ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ కృష్ణ కాంత్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఘన చరిత్ర గల బారాషాహీద్ దర్గా పరిసర ప్రాంతాలను గతంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దర్గా అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు చేశారన్నారు. 20 వేల మంది భక్తులు ఒకేసారి ప్రార్థనలు చేసేందుకు అనుకూలంగా ప్రార్థన మందిరాన్ని ఆయా నిధులతో నిర్మిస్తామన్నారు. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నుడా ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. రొట్టెల పండుగలో భక్తులకు అవసరమైన ఇతర ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులు జాయింట్ కలెక్టర్ తో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత నెల్లూరు బారాషాహీద్ దర్గా అభివృద్ధికి మంత్రి నారాయణ సహకారంతో ముఖ్యమంత్రి ఐదు కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో విశాల ప్రార్థనా మందిరాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో ప్రార్థనా మందిర డ్రాయింగ్ పూర్తి చేయడం జరిగిందని, నుడా ఆధ్వర్యంలో నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకైన నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా నుడా ఆధ్వర్యంలో ప్రార్థన మందిరాన్ని నిర్మిస్తామన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు వేగవంతంగా చేయటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్, నుడా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగ తెగి పాక్షికంగా ఇల్లు, ఆస్తి నష్టం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 15 :** చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ముస్లిం కాలనీలో విషాదకర ఘటన చోటు చేసుకుంది కోవిలంపాడు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ముస్లిం కాలనీ ఇండ్ల మీదుగా ఆనికాళ్లపల్లి ఫీడర్ 11 కేవి విద్యుత్తు లైను కలదు ఆదివారం మధ్యాహ్నం సమయంలో షేక్ మస్తానమ్మ గృహమునందు విద్యుత్ తీగ ఒక్కసారిగా తెగి పడటంతో ఇంట్లో మంటలు చెలరేగి పాక్షికంగా ఇల్లు దెబ్బ తిన్నది అలాగే ఇంట్లో గల మంచము సైకిల్ కుర్చీలు బట్టలు, వాషింగ్ మిషన్ టీవీ , కూలర్ మరియు వివిధ వస్తువులు సుమారు 60 వేల రూపాయలు సామాగ్రి దగ్ధమైనట్లు షేక్ మస్తానమ్మ మరియు కాలనీ వాసులు తెలిపారు కాలనీలో సుమారు 60 కుటుంబాలు నివాసము ఉంటున్నారు విద్యుత్ ఘాతానికి చాలాచోట్ల నివాస గృహాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయినట్లు సమాచారం. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడం ఊరట కలిగించిందని వారన్నారు అగ్నికి గురై ఇంటిలో వస్తువులు కాలిపోవడంతో షేక్ మస్తానమ్మ కుటుంబానికి కాలనీలో నష్టపోయిన నివాస గృహాల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులను పరిశీలించి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని కాలనీవాసులు కోరారు ఈ విషయము తెలుసుకొని ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా మరియు కాలనీవాసులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి, పామూరు ఏఈ సిఎస్పురం ఇన్చార్జి షేక్ జిలాని, ఎల్ ఐ కరుణాకర్, జేఎల్ఎం నారాయణ వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి విచారణ ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి లైను మార్చుటకు స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలియపరిచామని ఇంతవరకు ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఇంటిపై నుండి విద్యుత్తు తీగలను, కరెంటు స్తంభాలను తొలగించి ఊరి బయట ఖాళీ స్థలాల మీదుగా విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను గ్రామస్తులు కోరారు ఈ సందర్భంగా విద్యుత్తు ఏడి కృష్ణారెడ్డిని వివరణ కోరగా ఈ కాలనీ ఏర్పడక ముందు విద్యుత్తు లైను వేశారని , విద్యుత్తు లైను ఉండగానే ఇల్లు నిర్మాణం చేపట్టారని అన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఇలాగే కొనసాగుతున్నదని తెలిపారు ఈ ప్రదేశము నుండి విద్యుత్తు స్తంభాలు మార్చుటకు సుమారు 12 విద్యుత్తు స్తంభాలు అవసరమవుతాయని ఈ విషయాన్ని ఆర్ డి ఎస్ ఎస్ అధికారులకు ప్రపోజల్ పంపించామని మంజూరైన వెంటనే విద్యుత్ స్తంభాలు మారుస్తామని తెలిపారు

# పాకల బీచ్‌లో యోగాంధ్రలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 15 :** ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. “యోగాంధ్ర- 2025” మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, యోగా భారతీయ సంస్కృతిలో భాగమని, దీనిని మనందరం ఆచరించాలన్నారు. వన్ ఇయర్...వన్ హెల్త్ పేరుతో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించగా ఇప్పటికే గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద, త్రిపురాంతకం దేవస్థానం వద్ద, కొత్త పట్నం బీచ్ వద్ద యోగ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందని, ఈ రోజు పాకల బీచ్ నందు యోగ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నారన్నారు. 21వ తేదీన రాష్ట్రంలోని లక్ష ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జూన్ 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. దీంతో పాటు 25 వేల మంది పిల్లలు 125 సూర్య నమస్కారాలు చేయబోతున్నారని మంత్రి వివరించారు. ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ యోగ సాధన చేస్తూ ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో యోగ నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది ఒక లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగస్వాములు అయ్యేందుకు ఇంతవరకు జిల్లాలో 9.60 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారన్నారు. యోగాంధ్ర కార్యక్రమం కింద పర్యాటక ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగ అభ్యసన కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు సింగరాయకొండ మండలంలోని పాకల బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పర్యాటక ప్రదేశాలు అయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు, త్రిపురాంతకం దేవస్థానం, కొత్తపట్నం బీచ్ నందు యోగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవితాన్ని పొందాలన్నారు. జిల్లా ఎస్ పి ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ, యోగ ను మన జీవితంలో భాగం చేయడంతో పాటు యోగ యొక్క గొప్ప తనాన్ని ప్రజలకు తెలియచేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర క్యాంపెయిన్ జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. మంచి ఆరోగ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని ఇచ్చే యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలన్నారు. యోగ దినోత్సవాన్ని భారత ప్రధాని వైజాగ్ లో ప్రారంభించడం జరుగుతుందని, ఈ యోగ కార్యక్రమంలో 5 లక్షల మందితో పాల్గొంటారని తెలియచేస్తూ, అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రకాశం జిల్లాలో 6,758 ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2047 నాటికి ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలు జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 20వ తేదీన స్వయం సహాయక సంఘాల సభ్యులతో పెద్దఎత్తున యోగ కార్యక్రమాన్ని జరుపుకోనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అలాగే 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. యోగ గురువు పతంజలి బాల సుబ్రమణ్యం గారి ఆధ్వర్యంలో ఈ యోగాసనాలు నిర్వహించారు.

# చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి



(3వ పేజీ తరవాయి) ఇంటర్మీడియట్ విద్యార్థులు చాలామంది డ్రాప్ ఔట్ అవుతున్నారని పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను తీసుకుని రావాలని కలెక్టర్‌ని కోరారు. నందికొట్కూరు ప్రాంతంలో ఉన్నటువంటి కుటుంబాల తలసరి ఆదాయం పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే ఎలా పుట్టింది..

## ఎందుకు జరుపుకోవాలి.. చరిత్ర ఏం చెబుతోంది..

(3వ పేజీ తరువాయి) విలియం జాక్సన్ స్మార్ట్ ప్రసిద్ధ కవి, రచయిత మరియు శిల్పి. తనతో కలిపి ఐదుగురు తోబుట్టువులను పెంచడంలో తన తండ్రి పాత్ర ఎంతో ఉందని సొనోరా గ్రహించారట. తండ్రులు కూడా గుర్తింపు ఇవ్వాలని వారు కూడా ప్రశంసలకు పాత్రులని భావించి స్పోకేన్ మినిస్టీరియల్ అసోసియేషన్‌కు ఫాదర్స్ డే ఆలోచనను ప్రతిపాదించారట సొనోరా. అలా మొదటి ఫాదర్స్ డే 1910 జూన్ 19న వాషింగ్టన్‌లోని స్పోకెన్‌లో జరిపారు. 1972 నుంచి రిచర్డ్ నిక్సన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, ఫాదర్స్ డే అధికారికంగా యునైటెడ్ స్టేట్స్‌లో జాతీయ సెలవుదినంగా గుర్తించబడింది. యునైటెడ్ స్టేట్స్‌లో ఫాదర్స్ డేని గుర్తింపు పొందిన సెలవుదినంగా నిర్వహించుకోవడం వెనుక ఆమె పాత్ర ఎంతో ఉంది.

**తండ్రికి కూతురితో అనుబంధం.. :**

తండ్రికి కొడుకుతో కన్నా కూతురుతో ఉండే అనుబంధాన్ని ప్రత్యేకంగా చెప్పాలి. ఏ విషయాన్నైనా తండ్రికి షేర్ చేయడానికి కొడుకు భయపడితే.. కూతురు ధైర్యంగా చెప్పగలుగుతుంది. ఎంతో గారాబంగా అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు మెట్టినింటికి వెళ్లిపోతుంటే తల్లి పైకి వెక్కి వెక్కి ఏడుస్తుంటే తండ్రి లోలోపల కుమిలిపోతాడు. కొడుకు పట్ల అమితమైన ప్రేమ ఉన్నా.. బాధ్యతలు నేర్పడంలో కాస్త కఠినంగా ప్రవర్తిస్తాడు తండ్రి . అయినా బిడ్డలంటే తండ్రికి పంచ ప్రాణాలు.


**తండ్రి కష్టం గురించి :**

నిజంగానే నాన్న కష్టం గురించి మాట్లాడుకుంటే సమాజంలో పెద్దగా చర్చ జరగదు. కుటుంబాన్ని పోషించడం కోసం తండ్రి పడే కష్టం కంటికి కనిపించదు. పిల్లలు, చదువులు, ఉద్యోగాలు, పెళ్లిళ్లు అంటూ ఒక్కొక్క బాధ్యతల్ని పూర్తి చేసి వారికి మంచి భవిష్యత్ అందించేదాకా తండ్రి పడే కష్టం మాటల్లో చెప్పలేనిది. ఆడవారితో కంపేర్ చేస్తే మగవారి జీవితం ఎక్కువగా బయట ప్రపంచంలోనే గడిచిపోతుంది. పిల్లలతో గడపడం వారితో సంతోషాలు, సరదాలు తక్కువ అనే చెప్పాలి. కుటుంబాన్ని పోషించడానికి రోజంతా శ్రమ పడి వచ్చి కాసేపు తన బిడ్డలతో గడిపే సమయం అరుదుగా దొరుకుతుంది. తండ్రి అంటే పిల్లలకు ఎక్కడో చిన్న భయం ఉంటుంది. తండ్రి పెట్టే ఆ భయం వెనుక అతను ఇచ్చే భద్రత, క్రమశిక్షణ దాగి ఉంటాయి.

**తండ్రిని గుర్తు పెట్టుకోవాలి.. :**

జీవితానికి ఓ దారి చూపించిన తండ్రిని ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలి. వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. చిన్నప్పుడు మనం అడక్కుండానే మన ఇష్టాలు తెలుసుకుని నెరవేర్చిన తండ్రికి ఏది ఇష్టమో మీరెప్పుడైనా గమనించారా..? వారి చిన్న చిన్న ఆనందాలు గుర్తించారా..? కనీసం ఈరోజైనా మీ తల్లిదండ్రుల దగ్గర కాస్త సమయం గడపండి. వారితో మీరు పంచుకున్న ఎన్నో అనుభవాలను గుర్తు చేసుకోండి. అందమైన బహుమతులు ఇవ్వండి. అన్నింటి కన్నా మీకు మేమున్నామనే భరోసా ఇవ్వండి. కాలం మారిపోయింది.. రెక్కలొచ్చిన బిడ్డలు తల్లితండ్రుల్ని మర్చిపోతున్నారు. తమ దారి చూసుకుని వెళ్లిపోతున్నారు. ఇదివరకులా పేరెంట్స్ కూడా బిడ్డలను కనడమే కానీ వారేదో తమని చూస్తారనే భ్రమలు వదిలి వాస్తవంలో జీవిస్తున్నారు. వారికి భవిష్యత్తు ఇచ్చి తమ అడ్రస్ వృద్ధాశ్రమాలే అని ముందుగానే ఫిక్స్ అయిపోతున్నారు. ఎదురుగా ఉన్నా తల్లిదండ్రుల్ని పట్టించుకోని బిడ్డలు కొందరైతే.. విదేశాల్లో స్థిరపడిపోయి పేరెంట్స్‌కి డబ్బులు పంపించి వారి బాధ్యతలు చూసేస్తున్నాం అనుకునే బిడ్డలు ఉన్నారు. చాలామంది ఒంటరైన భార్యాభర్తలు ఉంటారు. లేదా పిల్లలు పంచుకోవడం వల్ల తలో చోట ఉన్నవారు ఉంటారు. వారున్న పరిస్థితి మనకెదురైతే అనే ఆలోచన చేయండి. ఒంటరిగా ఉన్న మీ తండ్రిని జాగ్రత్తగా చూసుకోండి. జీవితం మొత్తం పిల్లల కోసమే కష్టపడి కనీసం చరమాంకంలో కలిసి బతుకుదామనుకున్న తల్లితండ్రుల్ని విడదీయకండి. వారి కంట కన్నీరు రాకుండా చూసుకోండి. తాము పస్తులున్నా మనకు తిండిపెట్టి.. బతుకునిచ్చిన తల్లితండ్రుల్ని బాధ్యతల పేరుతో పంచుకోకండి. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో ఇదే వారికి అందరూ ఇవ్వగలిగిన విలువైన బహుమతి. ఇక ఫాదర్స్ డే రోజు నాన్నకి ఇష్టమైన పనిచేయడం.. ఇష్టమైన బహుమతి ఇవ్వడం.. ఇష్టమైన ఫుడ్ తినిపించడం.. చేస్తే సంతోషపడతారు. కొడుకులు, కూతుర్లు ఇలాంటి సందర్భాల్లో అయినా తల్లితండ్రుల దగ్గరకు వస్తే వారి ఆనందం మాటల్లో చెప్పలేం. సెల్ ఫోన్ మెసేజ్ లలో, వీడియో కాల్స్ లో పంచే ప్రేమలకు.. ప్రత్యక్షంగా వారిని కలిసి కాసేపు గడిపిన సమయానికి చాలా తేడా ఉంటుంది. ఎన్ని ఇంపార్టెంట్ పనులు ఉన్నా ఈరోజున ( జూన్ 15) పోస్ట్ పోన్ చేసుకుని మీ పేరెంట్స్ దగ్గర కాసేపు గడపండి. ఈ ఒక్కరోజే కాదు ప్రతిరోజు మీ జీవితానికి కారకులైన తల్లితండ్రుల్ని ప్రేమిచండి. కంటికి రెప్పలా కాపాడుకోండి. అందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు.


# పంచాయితీల్లో పైసలు లేవు : డా.తులసి రెడ్డి



**కడప, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 15 :** గ్రామ పంచాయతీ లలో పైసల్ లేని కారణంగా పారిశుధ్యం పడకేసింది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం రెండవ విడత 15వ ఆర్థిక సంఘం నిధులు రు 1121 కోట్లు కేంద్ర ప్రభుత్వం 5 నెలల క్రిందట రాష్ట్రానికి విడుదల చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు విడుదల చేయలేదు. గ్రామ పంచాయితీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి లో వున్నాయి. పంచాయితీల్లో పారిశుధ్యం పడకేసింది. అంటు వ్యాధులు ప్రబలు తున్నాయి. వేంపల్లి గ్రామ పంచాయతీ లో 6 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం క్రింద రైతులు వడ్డీకి అప్పు తెచ్చి గోకులం,మినీ గోకులం షెడ్లు నిర్మించుకున్నారు. 6 నెలలయింది. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాని కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# బంగాళదుంప రసం.. ఇలా వాడండి.. చర్మం మెరిసిపోతుంది..





**హైదరాబాద్ పెన్ పవర్:** బయటకు వెళ్లాలంటే చాలామంది ఇబ్బంది పడతారు. ఫేస్?పై ఉండే మచ్చల.. మొటిమలు.. ముడతల వల్ల ఎక్కడకువెళ్లలేరు. మేకప్? వేసుకున్నా సరే ఇబ్బందిగా ఫీలవుతారు. మచ్చలను.. మొడిమల స్పాట్స్? ను.. ముడతలను వంటింటి చిట్కాలు ఉపయోగించి చర్మాన్ని ఉంచుకోవచ్చు. వీటన్నింటిని ఒక్కసారిగా పోగొట్టుకోలేం. కానీ, కొన్ని ప్రయత్నాలు చేస్తే ఈజీగానే సమస్యని దూరం చేసుకోవచ్చు. అందులో ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి. వీటిలో భాగంగా బంగాళాదుంపని వాడి ముఖంపై ఉన్న సమస్యల్ని ఎలా దూరం చేసుకోవాలో తెలుసుకోండి.ముఖానికి బంగాళాదుంప రసంని వాడితే చాలా మార్పులు కనిపిస్తాయి. దీనిని రెగ్యులర్‌గా, కనీసం వారంలో 2 రోజులు వాడితే స్కిన్ ప్రాబ్లమ్స్ చాలా వరకూ తగ్గుతాయి. స్కిన్ కూడా అందంగా మెరుస్తూ కనిపిస్తుంది. .

విటమిన్ సి : బంగాళదుంప రసంలో ప్రకాశింపజేసే లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్? సి మెలనిన్? అనే ఓ రకమైన కొవ్వు పదార్థాన్ని తగ్గిస్తుంది. దీనివలన శరీరంపై నల్లమచ్చలు తగ్గుతాయి. రోజూ రాత్రి సమయంలో బంగాళ దుంప రసాన్ని ఫేస్?కు పట్టించి.. మచ్చలున్న ప్రాంతంలో దీనితో మాలిష్? చేయాలి. క్రమేణ మచ్చలు మటుమాయం అయి.. చర్మం అందంగా ఉంటుంది.

ఫ్రీ రాడికల్స్....యాంటీఆక్సిడెంట్‌లు: బంగాళదుంప రసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు .. ఫ్రీ రాడికల్స్....యాంటీఆక్సిడెంట్‌లు.. చర్మంపై కలిగే ఒత్తిడిని తగ్గిస్తాయి. పిగ్మేంటేషన్? సమస్యలనుంచి కాపాడుతుంది. వృద్ధాప్యంలో చర్మంపై ఏర్పడే ముడుతలను నివారిస్తుంది. చర్మం కాంతివంతంగా ఉంచేందుకు బంగాళదుంప రసం కీలకపాత్రపోషిస్తుంది.

ఎంజైమ్?లు: బంగాళదుంప రసంలో అనేక ఎంజైమ్? లు ఉంటాయి. ఇవి హెల్దీ చర్మకణాల పెరుగుదలను ప్రోత్సహిస్తుది. చర్మ పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. చర్మంపై ఏర్పడిన అలెర్జీని తగ్గిస్తుంది. మొటిమల మచ్చలను తొలగిస్తుంది. చర్మం కాంతివంతంగా: బంగాళదుంప రసం స్కిన్? బ్లీచింగ్? ఏజంట్? గా పని చేస్తుంది. మొటిమలు.. వృద్యాప్యం వలన ఏర్పడే స్పాట్స్? ను తొలగిస్తుంది. పొటాటో ఉండే స్టార్చ్ కంటెంట్ చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది.

చర్మం హైడ్రేట్ గా : బంగాళదుంప రసం చర్మాన్ని హైడ్రేడ్?గా ఉంచుతుంది. చర్మం మంటగా ఉంటే ఈ రసం అప్లై చేస్తే ఉపశమనం కలుగుతుంది. . పొడి బారిన చర్మం.. ఎర్రబడిన చర్మం ఉన్నవారికి బంగాళదుంప రసం చాలా ఉపయోగపడుతుంది. చర్మంపై చిన్న చిన్న పుండ్లను తగ్గిస్తుంది. నల్లటి వలయాలు..కళ్ళ కింద బంగాళాదుంప రసం లేదా బంగాళాదుంప ముక్కలను పూయడం వల్ల నల్లటి వలయాల సమస్య తగ్గుతుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది.

# ఫస్ట్ టైం ఎమ్మెల్యేలు ఈమెను చూసి నేర్చుకోండి.. చంద్రబాబు క్లాస్




**హైదరాబాద్ పెన్ పవర్:** నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి కుటుంబానికి ఒక ప్రత్యేకత ఉంది. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయన రాజకీయాల్లోకి రావడంతో ప్రజలకు పెద్దగా పరిచయం అక్కరలేకుండా పోయింది. తొలుత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీ నుంచి రాజ్యసభ గా ఎంపికయ్యారు. తర్వాత 2024 ఎన్నికల్లో ఆయన వైసీపీ అధినేత జగన్ వ్యవహారశైలిపై విసుగు చెంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనను ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డికి ఎమ్మెల్యే టిక్కెట్ టీడీపీ నుంచి లభించింది. పారిశ్రామికవేత్తగా ఎదిగిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తాను ఏర్పాటు చేసిన వీపీఆర్ సంస్థ ద్వారా నెల్లూరులోని అనేక నియోజకవర్గాలలో మంచినీటితో పాటు ఇతర ప్రజాసమస్యలను పరిష్కరించేదిశగా అడుగులు వేశారు.

**కోవూరు నుంచి గెలిచి...**

దీంతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కోవూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై విజయం సాధించారు.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తొలిసారి రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చిన వెంటనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అందులోనూ తాము ఇష్టపడే కోవూరు నియోజకవర్గంలో గెలవడంతో నిరంతరం అక్కడే పర్యటిస్తూ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండటంతో డబ్బున్న వాళ్లు ఎన్నికయితే ఎన్నికల తర్వాత అందుబాటులో ఉండరన్న అభిప్రాయాన్ని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెరిపేయగలిగారు. ప్రధానంగా కోవూరు నియోజకవర్గంలో నెలకొన్న రహదారులు, మంచినీటి సమస్యపై ఆమె దృష్టి సా

**నెల్లూరులో ఉన్నప్పటికీ...**

తాను నెల్లూరులోని తన ఇంట్లో ఉన్నప్పటికీ కోవూరు నుంచి కార్యకర్తలు వస్తే వెంటనే వారిని కలసి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా, ఆరోగ్యపరమైన సమస్యలతో వస్తే వారికి వైద్య పరంగా కూడా సాయం అందిస్తుండటంతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరులో పాతుకుపోతారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మామూలుగానే సేవా కార్యక్రమాలను చేసి రాజకీయాల్లోకి వచ్చిన కుటుంబం కావడంతో ప్రజాసేవలోనూ ముందున్నారని అంటున్నారు. తన భర్త ఎంపీగా బిజీగా ఉన్నప్పటికీ నెల్లూరు జిల్లాలో నలుమూలల నుంచి వచ్చిన వారికి కూడా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుండటంతో ఆమె సింహపురి పాలిటిక్స్ లో కీలకంగా మారారు.

**టీటీడీ పాలకమండలి సభ్యురాలిగా...**

దీంతో పాటు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు కూడా కావడంతో తిరుమల వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం సిఫార్సు లేఖలకోసం వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకు వచ్చే వారిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో వైద్యం కోసం మాత్రమే కాకుండా మరొక వైపు తిరుమలలో సిఫార్సు లేఖలు కోసం వచ్చే వారే అధికం. ఒకవైపు గృహిణిగా మరొక వైపు రాజకీయ నేతగా కోవూరు ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి డిఫరెంట్ స్టయిల్ లో వెళుతున్నారని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ లో అన్నారట. అందరూ ఆమెను చూసి నేర్చుకోవాలని, తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా పట్టుదల, అంకిత భావం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని చూసి అలవర్చుకోవాలని చెప్పడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

# మృత్యువు ఇంటి తలుపు తట్టినా డోర్ తీయని ఆ ఏడుగురు?




**హైదరాబాద్ పెన్ పవర్:** మృత్యువు ఇంటి ద్వారం వద్దకు వచ్చి వెళ్లిపోతుందంటే ఎవరూ నమ్మరు. అయితే దీనిని ఖచ్చితంగా కొన్ని సార్లు నమ్మి తీరాల్సిందే. ఎందుకంటే ఖచ్చితంగా మరణించే ఘటన నుంచి తప్పించుకోవడానికి అనేక కారణాలుంటాయి. అది వాళ్లంతట వాళ్లు తీసుకున్న నిర్ణయాలు కొన్ని అయితే, మరికొన్ని అవాంతరాలతో ఆగిన వారు మరికొందరు. అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా ప్రమాదం ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తుంది. ఏడుగురు వివిధ కారణాలతో ప్రయాణాన్ని మానుకోవడంతో మృత్యువు నుంచి తప్పించుకున్నారు.

**వందల మంది మరణించిన...**

అహ్మదాబాద్ లో విమాన ప్రమాదం జరిగి దాదాపు 276 మంది మరణించిన సంగతి తెలిసిందే. విమానంలో ఉన్న ఒకే ఒక్కడు ప్రాణాలతో బయటపడ్డారు. రమేష్ కుమార్ విశ్వాస్ ఒక్కరే అదృష్ట వశాత్తూ ప్రాణాలను దక్కించుకున్నాడు. మృత్యువును జయించాడు. ఇక అయితే ఏడుగురు ప్రయాణికులు అహ్మదాబాద్ విమానంలోకి ఎక్కకుండానే వివిధ కారణాలతో మానుకున్నారు. దీంతో ఆ ఏడుగురు ప్రాణాలు దక్కాయని చెప్పాలి. దీంతో మృత్యువు వారి చెంతకు వచ్చి మరీ ముఖం చాటేసిందనే అనుకోవాల్సి ఉంటుంది.

**అహ్మదాబాద్ నుంచి...**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఏడుగురు తృటిలో తప్పించుకున్నారు. అందులో ఒకరు భూమి చౌహాన్. అహ్మదాబాద్ లో ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా పది నిమిషాలు ఆలస్యం కావడంతో భూమి చౌహాన్ ప్రయణించలేకపోయారు. ఇక మరో ప్రయాణకుడు తాను ఇప్పుడు ప్రయాణించలేనని ప్రయాణాన్ని క్యాన్సిల్ చేసుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆయన వయసు పెద్దది కావడంతో ఆరోగ్య సమస్య దృష్ట్యా ప్రయాణాన్ని విరమించుకున్నాడు. ఇక మరొక ఇద్దరికి వీసా, పాస్ పోర్టులు సక్రమంగా లేకపోవడంతో అధికారులు వారి ప్రయాణానికి అడ్డుచెప్పారు. ఇక మరొకరు తల్లి తన కోసం విలపిస్తుందని ఒక కుమారుడు తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నాడు. ఇలా ఏడుగురు మృత్యువు సమీపంలోకి వచ్చినా బతికి పోయారు.

# పూణెలో ఘోర ప్రమాదం.. పాత వంతెన కూలి ఆరుగురి మృతి




**హైదరాబాద్ పెన్ పవర్:** మహారాష్ట్ర పూణెలో ఘోర ప్రమాదం జరిగింది. ఇంద్రాయణి నదిపై వంతెన కూలి పోయి ఆరుగురు మృతి చెందారు. వంతెన కుప్పకూలడంతో ఆరుగురు మృతి చెందగా, ఇరవై ఐదు మంది గల్లంతయ్యారు. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చి వంతెనపైకి వచ్చి నదిని చూస్తున్నారు. నిరుపయోగంగా ఉన్న వంతెన వంతెనపై నుంచి సెల్ఫీ దిగేందుకు కొందరు ప్రయత్నించారు. ఈ సమయంలో ఇంద్రాయణి నదిలో వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. పాత వంతెనపై ఎక్కువ మంది వెళ్లడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది.

**పాత వంతెన పైకి...**

పాత వంతెన పైకి ఎవరినీ ఎవరూ అనుమతించరు. ఈ వంతెనకు ప్రత్యామ్నాయంగా మరొక వంతెనను నిర్మించారు. అక్కడ ఆలయాన్ని సందర్శించుకునేందుకు ఎక్కువ సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. ఇంద్రాయణి నదిపై ఉన్న కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఎక్కువ మంది వీకెండ్ లో పర్యాటకులు వస్తుంటారు. గల్లంతయిన వారిలో కొందరిని స్థానికులు రక్షించారని తెలిసింది. ఇంద్రాయణి నదిపై ముప్ఫయి ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనను ఇప్పుడు వినియోగించకుండా వదిలేయడం, అక్కడ సెక్యూరిటీ లేకపోవడంతో పర్యాటకులు దానిపైకి ఎక్కడంతో అది ఒక్కసారిగా కూలిపోయింది.

**భారీ వర్షాలకు వరద నీరు...**

రెండు రోజులుగా కురుస్తునన భారీ వర్షాలకు ఇంద్రాయణి నదిలో వరద నీరు ఎక్కువగా ఉండటంతో వంతెన మీద పడి నుంచి వారుకొట్టుకు పోయారు. ప్రస్తుతం వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కనీసం వీకెండ్ లో అయినా ఇటువంటి పాత కాలం వంతెనల వద్ద సైన్ బోర్డులుఏర్పాటు చేయాలని, వంతెనపైన ఎక్కడం ప్రమాదకరమని, అలాగే పోలీసులను కూడా ఉంచితే ఈ పరిస్థితి తలెత్తేది కాదని అంటున్నారు. పర్యాటకులు ఎక్కువగా వచ్చే వీకెండ్ లో అయినా ఇలాంటి ఏర్పాటు చేయాల్సిందని, లేకుంటే వంతెనను ప్రభుత్వమే కూల్చివేసిఉంటే ఇంతదారుణం జరిగి ఉండేది కాదని అంటున్నారుజ

# వరస ప్రమాదాలకు కారణాలేంటి? అలెర్ట్ అయిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాఖండ్ లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మృతుల సంఖ్య ఏడుకు చేరుకుంది. ఉత్తరాఖండ్ లోని గౌరీకుండ్ లో ఈ ప్రమాదం జరిగింది. వాతావరణం సహకరించకపోవడం, ఉదయం 5.30 గంటల సమయంలో హెలికాప్టర్ బయలుదేరడంతో మంచుకురుస్తుండటంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఉత్తరాంఖండ్ లో వరస హెలికాప్టర్ ప్రమాదాలు ఆందోళనను కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకూ ముప్ఫయి మంది మరణించారు. కేదార్ నాథ్ ఆలయం తెరుచుకున్న తర్వాత ఇప్పటి వరకూ ఐదు హెలికాప్టర్లు ప్రమాదానికి గురయ్యాయి.

**సీరియస్ అయిన సీఎం...**

ఆర్యన్ ఏవియేషన్ కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్ నాథ్ కు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. వరస హెలికాప్టర్ ప్రమాదాలకు గల కారణాలపై విచారణ జరపాలని డిమాండడ్ వినిపిస్తుంది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ కూడా ఈ వరస ప్రమాదాలపై సీరియస్ అయ్యారు. హెలికాప్టర్ నిర్వహణలో లోపాలు ఉన్నాయా? లేక వాతావరణం అనుకూలించకే ఇటువంటి ఘటనలు జరుగుతన్నాయా? అన్నది విచారణలో తేల్చాలని సీఎం ఆదేశించారు. ఉత్తరాఖండ్ లో వాతావరణం ఎప్పటికప్పుడు మారుతుంటాయి. పైలట్ తో సహా ఏడుగురు మరణించారు.

**ప్రతి ఐదు నిమిషాలకు...**

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా హెలికాప్టర్లను నడపాలని కూడా ఆదేశాలు అందాయి. కేదార్ నాథ్ కు ప్రతి ఐదు నిమిషాలకు ఒక హెలికాప్టర్ వెళుతుంటుంది. కేదార్ నాథ్ ను దర్శించుకునే యాత్రికుల కోసం ఈ హెలికాప్టర్లను వినియోగిస్తారు. దీంతో చార్ ధామ్ యాత్రకు హెలికాప్టర్ ఫ్రీక్వెన్సీని తగ్గించాలని నిర్ణయించారు. మే 2వ తేదీన కేదార్ నాథ్ ఆలయం తలుపులు తెరుచుకున్నాయి.అప్పటి నుంచి వరస ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక మంది మృత్యువాత పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలకు ఇక చెక్ పెట్టాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం భావిస్తుంది. హెలికాప్టర్ ల పనితీరును పరిశీలించిన తర్వాత మాత్రమే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# మరో మూడు రోజులు భారీ వర్షాలు.. అలెర్ట్ చేసిన వాతావరణ శాఖ

**హైదరాబాద్ పెన్ పవర్:** మరో మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో భారీ వర్షాలు పడతాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో భారీ వర్షాలు పడతాయని చెప్పింది. పగటి పూట భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు కొన్ని ప్రాంతాల్లో ఉన్నాయని అన్నారు. కొన్నిచోట్ల భారీ వర్షాలు, మరికొన్నిచోట్ల మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

**మోస్తరు నుంచి తేలికపాటి...**

ఉత్తరకోస్తా, దక్షిణ కోస్తా లో ఈరోజు మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని, గంటకు ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది. రాయలసీమలో వర్షాలు మోస్తరుగా పడతాయని, కొన్ని చోట్ల పిడుగు పడే అవకాశముందని కూడా హెచ్చరించింది. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశముందని చెప్పింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ఎల్లో అలెర్ట్ జారీ**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో పాటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో ఇంకా మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు పడతాయని తెలిపింది. జోగులాంబ గద్వాల్, నారాయణపేట, వనపర్తి, రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబబాబాద్, వరంగల్ జిల్లాలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కూడా మోస్తరు వర్షాలు పడతాయని చెప్పింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# అంతర్జాతీయ క్రికెట్‌లో రెండు కొత్త రూల్స్.. న్యూ బాల్ అప్పుడే ఉపయోగించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ మెన్స్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రెండు కొత్త రూల్స్ తీసుకొని వచ్చింది. ఆదివారం (జూన్ 15) ప్రకటించిన ఈ రూల్స్ లో కంకషన్ ప్రత్యామ్నాయ నియమాలను సవరించడంతో పాటు వన్డే ఫార్మాట్ లో కొత్త బంతులను ఎప్పుడు ఉపయోగించాలో తెలిపింది. కంకషన్ సబ్‌స్టిట్యూట్ లో గందరగోళాన్ని తొలగించగా.. వన్డే ఫార్మాట్ లో బ్యాట్, బంతికి మధ్య కాంటెస్ట్ రసవత్తరంగా మార్చాలనే లక్ష్యాలను పెట్టుకుంది. ఐసీసీ సవరించిన రెండు రూల్స్ ఇప్పుడు చూద్దాం.

### వన్డేల్లో సవరించిన రెండు-బాల్ నియమం:

వన్డేల్లో రెండు న్యూ బాల్స్ ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు తొలి న్యూ బాల్ 25 ఓవర్లకు ముందు రెండో న్యూ బాల్ 25 ఓవరాల్ తర్వాత తీసుకునే రూల్ ఉంది. ఈ రూల్ ను ఐసీసీ సవరించింది. తాజాగా ఐసీసీ ప్రకటించిన రూల్ ప్రకారం రెండు కొత్త బంతులను 34 ఓవర్లలోపే వాడుకోవాలి. 34 నుంచి 50 ఓవర్ల మధ్యలో ఆ రెండు బంతుల్లో ఒకటే ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ మార్పు బౌలర్లకు అనుకూలంగా మార్చాలని ఐసీసీ భావించింది. ముఖ్యంగా చివరి ఓవర్లలో రివర్స్ స్వింగ్ రాబట్టడానికి ఈ రూల్ బౌలర్లకు ఉపయోగపడుతుంది.

### కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ లో సవరించిన మార్పులు:

ఈ రూల్ ప్రకారం టాస్‌కు ముందు కెప్టెన్లు ఐదుగురు కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ జాబితాను సమర్పించాల్సి ఉంటుంది. ఈ జాబితాలో
ఒక బ్యాట్స్‌మన్
ఒక ఆల్ రౌండర్
ఒక వికెట్ కీపర్
ఒక స్పిన్నర్
ఒక ఫాస్ట్ బౌలర్ ఉండాలి.

ఇప్పటి వరకు జట్లు ముందస్తు ప్రకటన లేకుండానే మ్యాచ్ సమయంలో కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలో అప్పటికప్పుడు ఎవరిని పంపించాలనే నిర్ణయం తీసుకునేవారు. కానీ ఇప్పుడు ముందుగానే ఐదుగురు కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్ జాబితాను సమర్పించాల్సి ఉంటుంది.

# మొత్తం 71 టెస్ట్ మ్యాచ్‌లు.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ పూర్తి షెడ్యూల్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2023-25 ముగిసింది. శనివారం (జూన్ 14) లార్డ్స్ లో ముగిసిన ఫైనల్లో ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి 27 ఏళ్ళ తర్వాత ఐసీసీ టైటిల్ అందుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి 2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ పైనే ఉంది. ఈ సైకిల్ లో మొత్తం 71 టెస్ట్ మ్యాచ్ లు జరుగుతాయి. ఆస్ట్రేలియా అత్యధికంగా 22 టెస్ట్ మ్యాచ్ లు ఆడనుంది. టీమిండియా 18 మ్యాచ్ లు ఆడుతుంది. బంగ్లాదేశ్, శ్రీలంక 12 టెస్ట్ మ్యాచ్ లే ఆడనున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి షెడ్యూల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం.

2025-27 టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ లో మొత్తం 9 జట్లు ఆడతాయి. జూన్ 17 నుండి గాలెలో జరగబోయే మొదటి టెస్ట్‌లో శ్రీలంక, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ తో టెస్ట్ ఛాంపియన్ షిప్ నాలుగో ఎడిషన్ ప్రారంభమవుతుంది. రెండుసార్లు రన్నరప్‌గా నిలిచిన టీమిండియా శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో రానున్న టెస్ట్ సైకిల్ ను ఆడబోతుంది. తాజాగా టెస్ట్ సిరీస్ గెలిచిన సౌతాఫ్రికా 2025 అక్టోబర్‌లో పాకిస్తాన్‌తో ఈ ఎడిషన్ లో తమ తొలి సిరీస్‌ను ఆడనుంది. టాప్ 2 కి అర్హత సాధించిన జట్లు ఫైనల్ ఆడతాయి. ఫైనల్ వేదిక ఖరారు కావాల్సి ఉంది.

**ఐసీసీ WTC 2025-27 పూర్తి మ్యాచ్ షెడ్యూల్:**

1)ఆస్ట్రేలియా- 22 టెస్టులు- ఇంగ్లాండ్ (5),న్యూజిలాండ్ (4),బంగ్లాదేశ్ (2),వెస్టిండీస్ (3),దక్షిణాఫ్రికా (3),ఇండియా (5)

2)బంగ్లాదేశ్- 12 టెస్టులు- పాకిస్తాన్ (2),వెస్టిండీస్ (2),ఇంగ్లాండ్ (2),శ్రీలంక (2),దక్షిణాఫ్రికా (2),ఆస్ట్రేలియా (2)

3) ఇంగ్లాండ్-21 టెస్టులు- ఇండియా (5), న్యూజిలాండ్ (3),పాకిస్తాన్ (3),ఆస్ట్రేలియా (5),దక్షిణాఫ్రికా (3),బంగ్లాదేశ్ (2)

4) ఇండియా -18 టెస్టులు- వెస్టిండీస్ (2),దక్షిణాఫ్రికా (2),ఆస్ట్రేలియా (5),ఇంగ్లాండ్ (5),శ్రీలంక (2),న్యూజిలాండ్ (2)

5)న్యూజిలాండ్ -16 టెస్టులు- వెస్టిండీస్ (3),ఇండియా (2), శ్రీలంక (2),ఇంగ్లాండ్ (3),ఆస్ట్రేలియా (4), పాకిస్తాన్ (2)

6) పాకిస్తాన్ -13 టెస్టులు- దక్షిణాఫ్రికా (2), శ్రీలంక (2), న్యూజిలాండ్ (2),బంగ్లాదేశ్ (2),వెస్టిండీస్ (2),ఇంగ్లాండ్ (3)

7) సౌతాఫ్రికా - 14 టెస్టులు - ఆస్ట్రేలియా (3),బంగ్లాదేశ్ (2),ఇంగ్లాండ్ (3),పాకిస్థాన్ (2),భారత్ (2),శ్రీలంక (2)

8) శ్రీలంక - 12 టెస్టులు- బంగ్లాదేశ్ (2),ఇండియా (2), సౌతాఫ్రికా (2),వెస్టిండీస్ (2), పాకిస్తాన్ (2),న్యూజిలాండ్ (2)

9) వెస్టిండీస్ - 14 టెస్టులు- ఆస్ట్రేలియా (3), శ్రీలంక (2), పాకిస్థాన్ (2),ఇండియా (2), న్యూజిలాండ్ (3),బంగ్లాదేశ్ (2)

# పాకిస్థాన్ కంటే దారుణమైన ఫీల్డింగ్.. మూడు రనౌట్స్ ఎలా మిస్ చేశారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఫీల్డింగ్ ఎంత ముఖ్యం అనే విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫీల్డింగ్ లో చక్కగా రాణిస్తే సగం మ్యాచ్ గెలిచేయొచ్చు. కీలక సమయంలో ఒక్క గ్రేట్ క్యాచ్ అందుకొని మ్యాచ్ ని ప్రత్యర్థి వైపు నుంచి లాగేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మెరుపు రనౌట్స్ తో మ్యాచ్ ను మలుపు తిప్పిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి. కానీ తమిళ నాడు ప్రీమియర్ లీగ్ మాత్రం అత్యంత చెత్త ఫీల్డింగ్ తో గల్లీ క్రికెట్ ను గుర్తు చేశారు. శనివారం (జూన్ 14) దిండిగల్ డ్రాగన్స్, మధురై పాంథర్స్‌తో జరిగిన మ్యాచ్ లో ఈ విచిత్ర ఫీల్డింగ్ సంఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేస్తున్న మధురై పాంథర్స్ 20వ ఓవర్లో హై డ్రామా చోటు చేసుకుంది. ఈ ఓవర్ లో పాంథర్స్ బ్యాటర్ కవర్ ఫీల్డర్ వైపు షాట్ కొట్టాడు. కవర్స్ లో ఫీల్డింగ్ చేస్తున్న అశ్విన్ నాన్-స్ట్రైకర్ ఎండ్ వైపు త్రో విసిరాడు. అయితే త్రో మిస్ అవ్వడమే కాదు బ్యాకప్ ఫీల్డర్ కూడా ఎదురుగా ఎవరూ లేరు. దీంతో ఫీల్డర్ పరిగెత్తుకుని వచ్చి బంతి విసిరేలోపు మరో పరుగు పూర్తి చేశారు. వికెట్ కీపర్ ఈ బంతిని అందుకోలేకపోవడంతో మూడో పరుగు కూడా పూర్తి చేశారు. పాయింట్ నుంచి బంతి విసిరినప్పుడు నాన్ స్ట్రైకింగ్ ఎండ్ లో ఎవరూ లేకపోవడంతో బంతి మిడ్ ఆన్ వైపుకు వెళ్ళింది. చివరిగా మిడ్ ఆన్ లో ఉన్న ఫీల్డర్ బంతిని విసరకుండా చేత్తో పట్టుకొని ముందుకు వచ్చాడు. ఒక్క పరుగు కూడా రాని పరిస్థితుల్లో దిండిగల్ డ్రాగన్స్ పేలవ ఫీల్డింగ్ తో ఏకంగా మూడు పరుగులు వచ్చాయి. ఈ మూడు సందర్భాల్లోనూ రనౌట్ ఛాన్స్ లు మిస్ అయ్యాయి. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన మధురై పాంథర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 150 పరుగులు చేసింది. 151 పరుగుల లక్ష్యాన్ని డ్రాగన్స్ కేవలం 12.3 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. కెప్టెన్ అశ్విన్ 29 బంతుల్లో 49 పరుగులు చేసి.. శివమ్ సింగ్ తో కలిసి 10.4 ఓవర్లలోనే 124 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

# వెంకీ నాగ్ ఒక మల్టీస్టారర్ చేస్తే..?

సిల్వర్ స్క్రీన్ పై ఒక స్టార్ హీరో కనిపిస్తేనే ఫ్యాన్స్ ఉగ్రూతలూగుతారు. అలాంటి తెర మీద ఇద్దరు హీరోలు స్క్రీన్ షేర్ చేసుకుంటే ఆ లెక్క వేరేలా ఉంటుంది. కొన్నాళ్లుగా తెలుగు తెర మీద మల్టీస్టారర్ ట్రెండ్ కొనసాగుతుంది. దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లే బాధ్యత అందరి హీరోల మీద ఉంది. ఈ క్రమంలో సీనియర్ స్టార్ హీరోల మల్టీస్టారర్స్ అయితే ఫ్యాన్స్ కి కన్నుల పండగగా ఉంటుందని భావిస్తున్నారు. అది కూడా కొన్ని రేర్ కాంబినేషన్స్ సెట్ అయితే ఫ్యాన్స్ కి వచ్చే కిక్కు మామూలుగా ఉండదు.



కుశిత కల్లపు క్యూట్‌నెస్‌ని వెదజల్లుతుంది

అలాంటి ఒక కాంబినేషనే విక్టరీ వెంకటేష్, కింగ్ నాగార్జున కలయిక. వెంకటేష్ సెంటిమెంట్ ఎమోషన్, నాగార్జున రొమాంటిక్ ఇక వర్సటాలిటీ ఇలా ఎవరికి వారు తమదైన శైలిలో మెప్పిస్తూ దశాబ్దాల కాలంగా తమ ఫ్యాన్స్ ని అలరిస్తున్నారు. ఐతే ఆఫ్ స్క్రీన్ వీరిద్దరి మధ్య ఉన్న రిలేషన్ అందరికీ తెలిసిందే. ఆన్ స్క్రీన్ వీళ్లిద్దరు కలిసి నటిస్తే చూడాలని అనుకుంటున్నారు.

వెంకటేష్, నాగార్జున కలిసి మల్టీస్టారర్ సినిమా చేస్తే చూడాలని అటు దగ్గుబాటి ఫ్యాన్స్, ఇటు అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. ఇద్దరు స్టార్స్ అది కూడా సీనియర్ హీరోలు ఇద్దరు అలా కలిసి ఒక కథలో భాగం అయితే రికార్డులు అదిరిపోతాయి. వెంకటేష్, నాగార్జున మధ్య చాలా క్లోజ్ రిలేషన్ షిప్ ఉంది కాబట్టి ఒకరిది ఎక్కువ మరొకరిది తక్కువ పాత్ర అని కాలిక్యులేట్ చేసుకునే అవసరం ఉండదు. సో సీనియర్ స్టార్స్ లో మల్టీస్టారర్ అంటూ వస్తే మాత్రం తప్పకుండా ఈ ఇద్దరిదే ముందు వచ్చే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు.సరైన కథ కుదిరితే వెంకీ, నాగ్ కలిసి నటించడానికి ఎప్పటికైనా రెడీ అనేస్తారు. నాగార్జున సినిమాలో తనది సెకండ్ ప్రియారిటీ ఉన్న పాత్ర అయినా సరే క్యారెక్టరైజేషన్ నచ్చితే చాలు ఓకే చెప్పేస్తాడు. ఇక వెంకటేష్ ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ కి తిరుగు ఉండదు. సో అర్జెంట్ గా ఈ ఇద్దరిని కలిపే ఒక కథను రైటర్స్ సిద్ధం చేస్తే అదిరిపోతుందని చెప్పొచ్చు. ప్రస్తుతం వెంకటేష్, నాగార్జున ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. తప్పకుండా ఈ కాంబో కుదరాలంటే ఒక మ్యాజిక్ జరగాల్సిందే. మరి అది ఎప్పుడు కుదురుతుందో చూడాలి.







సంజీదా షేక్ తన తాజా ఫ్యాషన్ షూట్‌లో చాలా అందంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com